


www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

తెలుగు రాష్ట్రాల మీదుగా

## అమృత్ భారత్



FRIDAY 23TH JANUARY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 292 COST : 3\- KHAMMAM, TELANGANA

శుక్రవారం 23 జనవరి 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 292 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## మందుబాబులపై ఉక్కుపాదం

మద్యం తాగి పట్టుబడితే జైలు, జరిమానా మాత్రమే కాకుండా వారి ఆఫీసులకు, కాలేజీలకు లేఖలు కూడా పంపుతాం

హైదరాబాద్ జాయింట్ కమిషనర్(ట్రాఫిక్) హెచ్చరిక

న్యూ ఇయర్ 'డ్రంక్ అండ్? డ్రైవ్'లో పట్టుబడ్డ 270 మందికి జైలు



### నైనీ టెండర్లపై అధ్యయనానికి

## సాంకేతిక కమిటీ

టెండర్ రద్దుకు కారణాలు, సింగరేణి నిబంధనలపై విశ్లేషణ

మూడు రోజుల్లో నివేదికకు కేంద్రం ఆదేశం

**హైదరాబాద్, జనవరి 22 :** ఒడిశాలోని నైనీ బొగ్గు గని టెండర్ల వ్యవహారంలో అవకతవకల ఆరోపణల నేపథ్యంలో అధ్యయనం చేసేందుకు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఇద్దరు అధికారులతో సాంకేతిక కమిటీ వేసింది. టెండర్? నోటిఫికేషన్? రద్దుకు గల కారణాలు.. సింగరేణి విధించినటెండర్? నిబంధనలను విశ్లేషించి మూడు రోజుల్లో నివేదికను సమర్పించాలని ఈ కమిటీని ఆదేశించింది. ఈ మేరకు బొగ్గు మంత్రిత్వశాఖ కార్యదర్శి ప్రద??పరాజ్? నయన్? ఉత్తర్వులు జారీ చేశారు. నైనీ టెండర్? నోటిఫికేషన్? రద్దు వెనక గల కారణాలను క్షుణ్ణంగా పరిశీలించాలంటూ కేంద్ర బొగ్గు గనుల మంత్రి కిషన్?రెడ్డి ఇచ్చిన ఆదేశాలతో ఆయన చర్యలు చేపట్టారు.




## లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలిస్తాం: భట్టి

**ఆసిఫాబాద్, జనవరి 22:** మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, రాబోయే ఐదేళ్లలో మహిళా సంఘాలకు లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు ఇస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఆసిఫాబాద్? జిల్లా జైనూరు మండలం జంగాం, బూసిమెట్ట, కెరమెరి మండలం మోడి గ్రామాల్లో గురువారం నిర్వహించిన సభలు, గ్రామస్థులతో ముఖాముఖీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రొసీడింగ్?లు, మహిళా సంఘాలకు రాయితీ రుణాలు, రైతులకు వ్యవసాయ పరికరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ ప్రపంచస్థాయిలో పోటీపడేలా 'యంగ్? ఇండియా ఇంటిగ్రేటెడ్? ఇంటర్నేషనల్? రెసిడెన్షియల్? స్కూల్స్?' నిర్మిస్తున్నామని చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో 25 ఎకరాల విస్తీర్ణంలో రూ.200 కోట్లతో ఏర్పాటు చేస్తున్నామని, రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి వంద పాఠశాలలకు అనుమతులు ఇచ్చామని తెలిపారు. గిరిజనుల అభివృద్ధికి ఇందిరా సౌర గిరిజన వికాసం పేరుతో పథకం తీసుకొచ్చామని తెలిపారు. 2023లో నిర్వహించిన పీపుల్స్? మార్చ్? పాదయాత్ర సందర్భంగా ప్రజలు తెలిపిన సమస్యలను రాసుకున్నానని, వాటిని బడ్జెట్?లో పొందుపరిచి నిధులు కేటాయిస్తున్నామని చెప్పారు. పాదయాత్రలో భోజనం పెట్టి తనతో పాటు నడిచిన గంగుబాయి, లక్ష్మీబాయి కుటుంబాలను హైదరాబాద్? ప్రజా భవన్?కు భోజనానికి రావాలని ఆహ్వానించారు.



### ఆస్ట్రేలియాలో మళ్లీ కాల్పుల కలకలం

## ముగ్గురు మృతి



### అన్ని జిల్లా కేంద్రాల్లో నర్సరీ మేళాలను

## ప్రోత్సహించాలి

హైదరాబాద్: రైతులు లాభం వచ్చే పంటలను పండించాలి ప్రపంచంలో పండే ప్రతీ పంట పండించేందుకు రాష్ట్ర వాతావరణం అనుకూలం నర్సరీలను పట్టణ వాసులకు, రైతులు ఉపయోగించుకోవాలి 19వ గ్రాండ్ నర్సరీ మేళాను ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు (వీఱఅఱర్‌వతీ ుబఎఝశ్రీ). ప్రపంచ వ్యాప్తంగా పండే ప్రతీ పంట పండించేందుకు రాష్ట్రంలో అనుకూలమైన వాతావరణం ఉందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం ఎన్టీఆర్? మార్గ్?లోని ఐమాక్స్?



### పరస్పర సహకారంతోనే తెలుగు

## రాష్ట్రాల అభివృద్ధి

డావోస్‌లో సీఎం రేవంత్‌తో ఏపీ మంత్రి లోకేశ్ భేటీ

**హైదరాబాద్/అమరావతి, జనవరి 22 :** పరస్పర సహకారంతోనే తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయని తెలంగాణ సీఎం రేవంత్?రెడ్డి, ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేశ్? అభిప్రాయపడ్డారు. స్విట్జర్లాండ్?లోని డావోస్?లో జరగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సు(డబ్ల్యూఈఎఫ్?) వేదికగా గురువారం ఇరువురు నేతలు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రేవంత్?ను మంగళగిరి



### తెలుగు రాష్ట్రాల మీదుగా

# అమృత్ భారత్

**నేడు కేరళలో ప్రారంభించనున్న ప్రధాని మోదీ**

**సామాన్యులకు 'వందేభారత్?' తరహా సౌకర్యాలు**

**చర్లపల్లి - తిరువనంతపురం మధ్య వీక్లీ రైలు**

**తెలంగాణకు రెండో సర్వీసు, రేపటి నుంచి బుకింగ్?**

న్యూఢిల్లీ/హైదరాబాద్ జనవరి 22: సామాన్య ప్రయాణికులకు వందేభారత్? తరహా అత్యున్నత ప్రమాణాలతో కూడిన ప్రయాణాన్ని అందించే లక్ష్యంతో ప్రవేశపెట్టిన 'అమృత్? భారత్? ఎక్స్?ప్రెస్? రైళ్లు' తెలుగు రాష్ట్రాల మీదుగా మరో సర్వీసు ను అందించనున్నాయి. కేరళలోని తిరువనంతపురం నుంచి దేశవ్యాప్తంగా 4 అమృత్? ఎక్స్?ప్రెస్? రైళ్లను ప్రధాని నరేంద్రమోదీ గురువారం ప్రారంభించనున్నారు. ఇప్పటికే చర్లపల్లి- ముజఫర్?పూర్? (బిహార్?) మధ్య ఒక అమృత్? భారత్? సేవలందిస్తుండగా, తాజాగా ప్రారంభం కానున్న తిరువనంతపురం- చర్లపల్లి వీక్లీ ఎక్స్?ప్రెస్? తెలంగాణకు రెండోది కావడం గమనార్హం. జనవరి 27నుంచి ప్రయాణికులకు అందుబాటులోకి రానున్న రైలు ప్రతి మంగళవారం ఉదయం 7గంటలకు చర్లపల్లి నుంచి బయలుదేరి.. మరుసటి రోజు మధ్యాహ్నం 2.45 నిమిషాలకు తిరువనంతపురం చేరుకుంటుంది. తిరిగి బుధవారం సాయంత్రం తిరువనంతపురంలో మొదలై, గురువారం రాత్రి 11.30 గంటలకు చర్లపల్లికి చేరుకోనుంది. తెలంగాణలోని నల్గొండ, మిర్యాలగూడ.. ఏపీలోని సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, బాపట్ల, ఒంగోలు, నెల్లూరు, రేణిగుంటల మీదుగా రైలు ప్రయాణిస్తుంది. ప్రయాణికులు శుక్రవారం నుంచి రైల్?వన్? యాప్? లేదా టికెట్? కౌంటర్ల ద్వారా టికెట్లు బుక్? చేసుకోవచ్చని అధికారులు తెలిపారు.

ప్రధాన ఆకర్షణలివే

ఈ రైళ్లు పూర్తిగా నాన్?ఏసీ అయినప్పటికీ, వందేభారత్? తరహాలో ఆధునిక సౌకర్యాలు ఉన్నాయి. ఈ రైలులో 8 స్లీపర్? క్లాస్? కోచ్?లు, 11 జనరల్? సెకండ్? క్లాస్?, 2 దివ్యాంగుల కోచ్?లతో పాటు ఒక ప్యాంట్రీకార్? ఉంటాయి. రెండు చివర్ల ఇంజన్లు ఉండడం వల్ల త్వరగా వేగం పుంజుకుంటుంది. మెరుగైన ఎర్గొనామిక్? డిజైన్?, ప్రతిసీటు వద్ద చార్జింగ్? పాయింట్లు, ఫోల్డబుల్? స్నాక్? టేబుల్స్?తో పాటు ప్రతి కోచ్?లో సీసీటీవీ పర్యవేక్షణ, సెన్సార్? ఆధారిత ట్యాప్?లు, మోడరన్? టాయిలెట్లు, ఎలక్ట్రో-న్యూమాటిక్? ఫ్లషింగ్? తదితర ప్రయోజనాలున్నాయి. దివ్యాంగులకు అనుకూలంగా స్పెషల్? కోచ్?లు, వీల్?చైర్? రాంప్?లు, ఆన్?బోర్డ్? ఫుడ్? సర్వీస్? వంటివి ఉంటాయని అధికారులు వెల్లడించారు.

### నైనీ టెండర్లపై అధ్యయనానికి

# సాంకేతిక కమిటీ

ఇక ఈ సాంకేతిక కమిటీలో కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖలోని డిప్యూటీ డైరెక్టర్? జనరల్? చేత్నా శుక్లా, డైరెక్టర్? మారపల్లి వెంకటేశ్వర్లు ఉన్నారు. ఈ కమిటీ నైనీ కోల్? బ్లాక్? మైన్? డెవలపర్?, ఆపరేటర్? (ఎండీవో) నియామకం కోసం గతేడాది నవంబరు 28న జారీ చేసిన టెండర్? ఆహ్వాన నోటీసును విశ్లేషించి, టెండర్? రద్దుకు కారణాలేంటి..? బొగ్గు ఉత్పత్తి కోసం ఇతర కోల్? కంపెనీలు అనుసరించే పద్ధతులేంటి..? సింగరేణి విధించిన టెండర్? నిబంధనకు, ఇతర కంపెనీల అనుసరిస్తున్న నిబంధనలకు తేడాలు ఏమున్నాయి..? కార్పొరేట్? సామాజిక బాధ్యత నిధులను ఏ విధంగా వెచ్చిస్తున్నారు..? ఏయే నిబంధనలు అనుసరిస్తున్నారు..? అనే అంశాలపై సింగరేణి ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి, మూడు రోజుల్లో నివేదిక అందించాల్సి ఉంటుంది.

# మందుబాబులపై ఉక్కుపాదం

హైదరాబాద్ జనవరి 22

: మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై హైదరాబాద్? సిటీ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. జైలుశిక్షలు, జరిమానాలతోనే సరిపెట్టకుండా నిందితుల భవిష్యత్తుపై ప్రభావం పడేలా కఠినంగా వ్యవహరించనున్నారు. డ్రంక్? అండ్? డ్రైవ్?లో పట్టుబడిన వారి వివరాలను.. వారు పనిచేసే ఆఫీసులకు, ఒకవేళ విద్యార్థులైతే వారు చదివే విద్యాసంస్థలకు అందించి వారిపై కఠినంగా వ్యవహరించేలా చేస్తామని హైదరాబాద్? సిటీ జాయింట్? కమిషనర్?(ట్రాఫిక్?) జోయెల్? డేవిడ్? హెచ్చరించారు. ఇక, కొత్త ఏడాది వేడుకల్లో మద్యంమత్తులో వాహనాలు నడిపి దొరికిపోయిన మందుబాబులకు న్యాయస్థానం జైలుశిక్ష విధించింది. పోలీసులు ముందుగా హెచ్చరించినట్లుగానే, డ్రంకెన్? డ్రైవ్? కేసుల్లో పట్టుబడ్డవారు గురువారం కటకటాల వెనక్కు వెళ్లారు. మద్యం మత్తులో వాహనాలు నడిపి ఇతరుల ప్రాణాలు తీసేవారిని 'రోడ్డు టెర్రరిస్టు'లతో పోల్చిన హైదరాబాద్? సీపీ సజ్జనార్?.. మందుబాబులను కట్టడి చేసేందుకు న్యూఇయర్? వేళ తనిఖీలు ముమ్మరం చేశారు. గత ఏడాది డిసెంబరు 24 నుంచి 31 వరకు హైదరాబాద్?లో నిర్వహించిన తనిఖీల్లో సుమారు 1200మందిపై పోలీసులు కేసు నమోదు చేయగా, ప్రస్తుతం 270 మందికి శిక్ష ఖరారైంది. వీరికి ఒకటి నుంచి మూడురోజుల పాటు జైలుశిక్షతో పాటు జరిమానా విధిస్తూ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా ట్రాఫిక్? అధికారులు మాట్లాడుతూ.. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని తనిఖీలు నిరంతరం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

### ఆస్ట్రేలియాలో మళ్లీ కాల్పుల కలకలం

# ముగ్గురు మృతి

మెల్‌బోర్న్, జనవరి 22: సిడ్నీ ఉగ్రదాడి ఘటన మరువక ముందే అస్ట్రేలియాలో మరోసారి కాల్పులు కలకలం రేపాయి. న్యూ సౌత్?వేల్స్? రాష్ట్రంలోని లేక్? కార్గిలిగో పట్టణంలో గురువారం జరిగిన కాల్పుల్లో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో ఇద్దరు మహిళలు ఉన్నారు. సుమారు 1500 జనాభా ఉన్న ఆ చిన్న పట్టణంలో తుపాకీ శబ్దాలు వినిపించడంతో స్థానికులు ఉలిక్కిపడ్డారు. కాల్పులకు తెగబడిన దుండగుడు భారీ తుపాకీతో ఇంకా నగరంలోనే ఉన్నాడని పోలీసులు భావిస్తున్నారు. ప్రజలెవరూ ఇళ్ల నుంచి బయటకు రావొద్దని హెచ్చరికలు జారీ చేశారు. గతేడాది డిసెంబర్? 14న సిడ్నీ బోండి బీచ్?లో జరిగిన ఉగ్రదాడిలో మరణించిన 15మంది మృతులకు నివాళిగా దేశవ్యాప్తంగా సంతాపదినం పాటిస్తున్న రోజే.. ఈ కాల్పులు జరగడం గమనార్హం. ప్రస్తుతం పోలీసులు ఆ ప్రాంతాన్ని ఆధీనంలోకి తీసుకుని నిందితుని కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

### అన్ని జిల్లా కేంద్రాల్లో నర్సరీ మేళాలను

# ప్రోత్సహించాలి

అంబేద్కర్? విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన 19వ గ్రాండ్? నర్సరీ మేళాలను మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని రకాల పండ్ల చెట్లు, పూలచెట్లతో పాటు రైతులు లాభం వచ్చే పంటలను పండించాలని మంత్రి సూచించారు. పచ్చదనాన్ని మరింత విస్తృతంగా అందుబాటులోకి తెచ్చేందుకు రాష్ట్రంలోని అన్నీ జిల్లా కేంద్రాల్లో నర్సరీ మేళాలు నిర్వహించాలని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

వీఱఅఱర్‌వతీ ూబఎఖ్మశ్రీ: అన్ని జిల్లా కేంద్రాల్లో నర్సరీ మేళాలను ప్రోత్సహించాలి

నర్సరీల ప్రోత్సాహంతో రైతులకు, పట్టణ వాసులకు లాభం

నర్సరీలకు ప్రత్యేక ప్రోత్సాహం ఇచ్చి (వీఱఅఱర్‌వతీ ూబఎఖ్మశ్రీ) హైదరాబాద్?లోనే కాకుండా పట్టణ వాసులందరికీ అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ప్రపంచ దేశాల్లో ఏ పంట పండినా ఆ పంటను మన తెలంగాణ రాష్ట్రంలో పండించేందుకు అనువైన వాతావరణం ఉందన్నారు. అకడమియా, ఆర్గానెట్? తదితర అన్ని రకాల పండ్ల చెట్లు, పూలచెట్లతో పాటు రైతులకు లాభం వచ్చే పంటలను రైతులు(ఖీుతీఎవతీం) పండించుకునే ఏర్పాట్లు చేయాలన్నారు. ఇలాంటి నర్సరీలు రైతాంగానికి, పట్టణ వాసులకు ఉపయోగపడాలన్నారు. ప్రతీ ఏటా పెద్ద ఎత్తున గ్రాండ్? నర్సరీ మేళాను నిర్వహించేందుకు ప్రోత్సహించడం, అదేవిధంగా పండ్లు, పూలమొక్కలు, కూరగాయల మొక్కల నర్సరీలను ప్రోత్సాహించేందుకు హార్టీకల్చర్? డిపార్ట్?మెంట్? కృషి చేస్తుందన్నారు. హార్టీకల్చర్? డైరెక్టర్? యాస్మిన్? భాషా మాట్లాడుతూ ఈ నర్సరీమేళాలో భారతదేశంలోని అన్ని పూలమొక్కలను అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

ఐదు రోజుల గ్రాండ్ నర్సరీ మేళా ప్రారంభం

ఈనెల 22 నుంచి 26 వరకు ఐదు రోజుల పాటు అందుబాటులో ఉందని తెలిపారు. అన్ని రకాలు ఆర్నమెంటల్? ప్లాంట్స్? ఫ్లవరింగ్?, ఫ్రూట్స్?, ఎక్సాటిక్? ప్లాంట్స్? అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. రైతులకు, పట్టణ ప్రాంతంలో గార్డెనింగ్?కు అవసరమైన పాట్స్? పాటింగ్? మెటీరియల్ ఇలా అన్ని వసతులకు వన్? స్టాప్? సొల్యూషన్?గా మేళాలో అందుబాటులో ఉన్నాయన్నారు. బోన్సాయ్? గార్డెన్?కు సంబంధించి అర్నమెంటల్? మెటీరియల్? , డెకరేషన్? మెటీరియల్? ప్రదర్శిస్తున్నారని తెలిపారు. దేశ వ్యాప్తంగా హర్యానా వెస్ట్? బెంగాల్? వంటి నార్తిండియన్? స్టేట్స్? , సౌత్? ఇండియన్? స్టేట్స్? నుంచి అన్ని ప్రదేశాల నుంచి వచ్చి ఈ మేళాలో ప్రదర్శిస్తున్నారని తెలిపారు. హైదరాబాద్? ప్రజలతో పాటు తెలంగాణ వాసులు ఈ ప్రదన్శనను సందర్శించి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మేళా ఇంచార్జ్ ఖాలీద్? అహ్మద్? మాట్లాడుతూ ఉదయం 9గంటల నుంచి రాత్రి 9గంటలకు ప్రదర్శన అందుబాటులో ఉంటుందన్నారు.

### పరస్పర సహకారంతోనే తెలుగు

# రాష్ట్రాల అభివృద్ధి

శాలువాతో లోకేశ్? సత్కరించి.. జ్ఞాపికను అందజేశారు. అనంతరం సీఎం రేవంత్? కూడా లోకేశ్?ను సత్కరించారు. ఈ నేపథ్యంలోనే ఏపీ విద్యాశాఖలో చేపట్టిన ప్రగతి సంస్కరణలు, ఐటీ ప్రగతి గురించి రేవంత్?కు లోకేశ్? వివరించారు. ఆంధ్రప్రదేశ్? విద్యకు నమూనాగా మారిందని, విద్యారంగంలో చేపట్టిన చర్యలు సత్ఫలితాలిస్తున్నాయన్నారు. తెలంగాణలో తాము చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను రేవంత్? వివరించారు. ఐటీఐలను స్కిల్? క్యాంప్?సలుగా తీర్చిదిద్దామని.. వాటిని సందర్శించాలని లోకేశ్?ను ఆహ్వానించారు. మేడారం జాతరకు వచ్చి వనదేవతలను దర్శించుకోవాలని లోకేశ్?ను కోరారు. పెట్టుబడుల సాధనలో పోటీ పడి దేశానికే తెలుగు రాష్ట్రాలు ఆదర్శంగా నిలవనున్నాయని ఇరువురు నేతలూ వ్యాఖ్యానించారు.

# పారదర్శకంగా ఇసుక సరఫరాకు చర్యలు

**ఓటిపిఎస్ (ఆన్లైన్ ట్రాన్సిట్ పాస్ సిస్టమ్) ద్వారా ఇసుక సరఫరా**

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**మన ఇసుక వాహనం ఆన్లైన్ వెబ్, మొబైల్ అప్లికేషన్ పై తహశీల్దార్లకు, ఎంపిడివోలకు ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**ఖమ్మం జిల్లా జనవరి 22**

ఓటిపిఎస్ (ఆన్లైన్ ట్రాన్సిట్ పాస్ సిస్టమ్) ద్వారా పూర్తి పారదర్శకంగా ఇసుక పంపిణీ కి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మన ఇసుక వాహనం ఆన్లైన్ వెబ్, మొబైల్ అప్లికేషన్ పై తహశీల్దార్లకు, ఎంపిడివోలకు ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, జిల్లాలో ఇసుక పారదర్శకంగా పంపిణీకి ఓటిపిఎస్ వెబ్, మొబైల్ అప్లికేషన్ ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. అప్లికేషన్ అమలుకు వచ్చిన తర్వాత మాన్యువల్ గా ఇసుక పంపిణీ చేయవద్దని కలెక్టర్ అన్నారు. అప్లికేషన్ లాంచ్ కాగానే జిల్లాలో ఉన్న ఇసుక రీచ్ లు, వాటిలో ఇసుక లభ్యతపై జాయింట్ తనిఖీలు చేపట్టి నివేదిక సమర్పించాలన్నారు. డాటాలో ఖచ్చితత్వం ఉండాలని, ఏ మండలంలో, ఏ రీచ్ లో ఎంత క్యూబిక్ మీటర్ల మేర ఇసుక లభ్యత ఉందో అప్లికేషను కు మ్యాపింగ్ చేయాలన్నారు. వచ్చే సోమవారం కల్లా మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఇసుక పంపిణీకి ధర నిర్ణయం చేపట్టాలన్నారు. సరసమైన ధరలో, సమయానికి ఇసుకను అందిస్తే, వినియోగదారుడు ప్రయివేటు కు వెళ్లి, నాసిరకం ఇసుక కొనే అవసరం కలగదన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, గృహ అవసరాలకు మొదటగా ఇట్టి అప్లికేషన్ ద్వారా ఇసుక పంపిణీ చేపట్టి, ఆ తర్వాత ప్రభుత్వ నిర్మాణాలకు అమలుచేయనున్నట్లు కలెక్టర్ అన్నారు. మన ఇసుక వాహనం వెబ్, మొబైల్ అప్లికేషన్ పై అధికారులు పూర్తి అవగాహన కల్గివుండాలన్నారు. యాప్ ప్రకారం పంచాయతీ కార్యదర్శులకు క్షేత్ర తనిఖీ, ఆమోదం తెలపాల్సి ఉన్నందున ఇట్టి దానిపై ఎంపిడివోలు మండల స్థాయిలో వర్క్ షాప్ ఏర్పాటుచేసి పంచాయతీ కార్యదర్శులకు, ట్రాన్స్పోర్ట్ వారికి పూర్తి అవగాహన కల్పించాలన్నారు. పంచాయతీ కార్యదర్శుల ఆమోదం పిదప తహసీల్దార్ చే టోకెన్ జారీచేయుట జరుగుతుందని అన్నారు. అధికారులు, ప్రజల్లో ఓటిపిఎస్ వెబ్, మొబైల్ అప్లికేషన్ పై పూర్తి అవగాహన కలిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాధాకృష్ణ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తహశీల్దార్లు, ఎంపిడివోలకు ఓటిపిఎస్ వెబ్, మొబైల్ అప్లికేషన్ పై అవగాహన కల్పించారు. అనంతరం తహశీల్దార్లు, ఎంపిడివోలు లేవనెత్తిన సందేహాల నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, ఏడి మైన్స్ సాయినాథ్, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, తహశీల్దార్లు, ఎంపిడివోలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపడాలి**

**-రెవెన్యూ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**-గ్రామాల్లో పారిశుద్ధ్యం, రెవెన్యూ సమస్యలపై తహశీల్దార్లు, ఎంపిడివోలతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**






**ఖమ్మం జిల్లా జనవరి 22**

ప్రజలకు సత్వర న్యాయం అందేలా అధికారులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో తహశీల్దార్లు, ఎంపిడివోలతో రెవెన్యూ సమస్యలు, గ్రామాల పారిశుద్ధ్యంపై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, అధికారులు ప్రజల దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇటీవల ఎన్నికైన నూతన సర్పంచుల శిక్షణా కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్య చర్యలను చేపట్టాలన్నారు. ఉదయాన్నే అధికారులు క్షేత్ర సందర్శనలు చేయాలన్నారు. గ్రామాల్లో వీధి దీపాల మరమ్మత్తులు చేపట్టాలన్నారు. గ్రామాలకు కేటాయించిన నిధులు 30 శాతం పారిశుద్ధ్యానికి, 30 శాతం త్రాగునీటి సరఫరాకు కేటాయించాలన్నారు. అన్ని గ్రామాల్లోని ట్రాక్టర్ లు పనిచేయు విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, త్రాగునీటి సరఫరాకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రిజిస్ట్రేషన్లకు సంబంధించి స్లాట్లను ఏ రోజుకారోజు పరిష్కరించాలన్నారు. స్లాట్ల పెండింగ్ ఉండరాదని, ప్రజలకు అసౌకర్యం కల్గించవద్దని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పిదప 45 రోజుల్లో గ్రౌండింగ్ కాని యెడల, అట్టి వాటిని రద్దు చేసి, ఎమ్మెల్యే ల దగ్గర తాజా ప్రతిపాదనలు తీసుకోవాలన్నారు. ఇట్టి రద్దు విషయంలో మరీ నిరుపేదలు ఉండి, ఆర్థికంగా కట్టుకోలేని వారున్నచో స్వయం సహాయక సంఘాల నుండి రుణం ఇప్పించే విధంగా సహకరించి, వారికి తోడ్పాటు అందించాలన్నారు. భూభారతి పోర్టల్ లో డాటా ఎంట్రీ ఆపరేటర్లు సమయానికి లాగిన్ అవ్వాలని, లాగిన్ కాకుండా స్లాట్ లను క్యాన్సిల్ చేస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. బుక్ అయిన స్లాట్లన్నీ హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు.

రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు నిబంధనల మేరకు పరిష్కరించాలన్నారు. భూ భారతి లో 60 రోజులకు పైబడి దరఖాస్తులు పెండింగులో ఉన్న వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి, యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలన్నారు. ఆమోదించిన దరఖాస్తులు ఆన్లైన్లో అప్ డెట్ వెంట వెంటనే చేయాలన్నారు. తహశీల్దార్లు వారి కార్యాలయంలో మౌళిక సదుపాయాల కల్పన విషయంలో కంప్యూటర్లు, ప్రింటర్లు తదితర ఆవశ్యకత లపై వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. సమస్యలుంటే వెంటనే దృష్టికి తేవాలన్నారు. 22ఏ భూముల విషయంలో నివేదిక వెంటనే సమర్పించాలన్నారు. జిల్లాలో 300 మంది లైసెన్స్ సర్వేయర్లు ఉన్నారని కలెక్టర్ అన్నారు. ప్రతి మండలంలో 5 పెద్ద సర్వే నెంబర్లను తీసుకొని సర్వే ప్రక్రియ చేయాలన్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలు, పిఓటి, అసైన్డ్, సీలింగ్, పోరంబోకు తదితర ఎంత విస్తీర్ణంలో ఉన్నది లెక్క తేల్చాలన్నారు. జిల్లాలో ప్రతి మండలం నుండి 3 గ్రామాల చొప్పున 70 గ్రామాల్లో రీ సర్వే ప్రక్రియ చేపట్టాలని కలెక్టర్ అన్నారు. అభివృద్ధి పనులకు భూ సేకరణ త్వరితగతిన చేయాలన్నారు. చింతకాని లో నర్సింగ్ కళాశాల, మధిర లో ఐటి హబ్ కు స్థల కేటాయింపు వెంటనే చేయాలన్నారు. ల్యాండ్ పార్సిల్ లను గుర్తించాలన్నారు. అధికారులు నిర్లక్ష్యం, నిర్లిప్తత ను సహించేది లేదని, ప్రాధాన్యత అంశాలపై వ్యక్తిగత శ్రద్ధ వహించాలని, అంశాల పరిష్కారం పై అధికారుల పనితీరును అంచనా వేయనున్నట్లు, పనితీరులో వెనుకబడ్డ వారిపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.

ఈ సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాస రావు, జిల్లాలోని తహశీల్దార్లు, ఎంపిడివోలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


# మక్క లు ధాన్యం గోల్ మాల్ చేసి న గోనుగోలు
# నిర్వాహకుడిపై చర్యలు తీసుకోవాలి

### అధికారం చూపించి అధికారులను కమ్మేసి....

**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ జనవరి 22(అక్షరం న్యూస్)**

గంగారం మండలం లోని మొక్కజొన్న ల కేంద్రం మ(రి గూడెం కు మంజూరు అయింది దాని పెద్ద ఎల్లాపూరం (గామానికి మార్చారు అమాయక రైతులను మోసం చేసి లక్షల రూపాయలు కాజేసిన మొక్కజొన్న ధాన్యం కోనుగోలు కేంద్ర నిర్వాహకుడిని వారికి సహకరించిన అధికారుల పైచట్ట పరమైన చర్యలు తీసుకోవాలని గంగారం మండలం లోని మక్క జోన్న రైతులు అధికారులను కోరుతున్నారు గురువారం రైతులు తమకు జరిగిన అన్యాయాన్ని ప(తికల ద్వారా అధికారులకు (పజలకు తెలియ జేయాలని విలేకరుల ను (వాత పూర్వకంగా కోరారు వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం లోనికోమట్లగూడెం (మ(రిగూడెం) (పాథమిక సహకరసంఘం అధ్వర్యంలో నడుస్తున్న మక్క ల ధ్యానం కోనుగోలు కేం(ద్రాన్ని పెద్ద ఎల్లాపూరం (గామానికి చెందిన వ్యక్తి మరి కోందరు తమపరపతిని వినియోగించి తమమోసాలకు అనువుగా ఉంటుందని అక్కడి నుండి పెద్ద ఎల్లపూరం(గామానికి తరలించారు అక్కడ రైతులందరూ కాయ కష్టం తప్పదగా మోసాలు తెలియవు దీన్ని అవకాశం గా తీసుకున్న కోనుగోలు కేం(ద నిర్వాహకుడు 50 కెజిల బస్తా కు గాను 51 కెజి 700 (గాములు తుకాలు వేయించు కున్నారని మక్కజోన్న ధ్యానం లో తరుగంటూ ఒక్కొక్క క్వింటాకి 2 కెజిల400 (గాములు తీశారని రైతులు తెలుపుతున్నారు ఇలా ఒక్కొక్క లారీ కి 7 నుండి 10 క్వింటాల ధాన్యాన్ని రైతుల నుండి 150 బస్తాలు అయితే ఒక్కొక్క రైతు కు 4000నుండి 1000 డబ్బులు కట్టుచేసి డబ్బులు కోడుతున్నాడు రైతుల నుండి మోసం చేసి దోసుకున్నారనిఅలా ఎక్కువ వచ్చిన ధ్యానపు డబ్బులను తమ అనుచర బినామీ ఖాతాల్లో జమ చేసుకున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు దీనికి లోడు సుతీలీ ఖరీదు వే (బిడ్జి ఖర్చులు (డైవర్ బత్తాఅంటూ రైతుల దగ్గర నుండి వందల రూపాయలు వసూలు చేశారని రైతులు తెలిపారు ఇలా అమాయక పు రైతులను మోసం చేసిన దళారీ ని అతనికి సహకరించిన వారిపై అధికారులు చెప్పితే ఏమా(త్రం అధికారులు అధికారులు చర్యలు తీసుకోలేదు వెంటనే అధికారులు పై చర్యలు తీసుకోని రైతులకు న్యాయం చేయాలనీ వేడుకుంటున్నారు మా దగ్గర 1 కెజి సుతీల్ 160 అయితే 280 ఇచ్చాడు మా వద్ద ఏఎలారీలో ఎన్ని క్వింటాళ్ల ధాన్యం ఎక్కువ వచ్చిందో లారీ రిజిస్టర్ నంబర్లతో సహా ఆధారాలు న్నాయని రైతులు తెలిపారు ఈవిషయమై జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసినట్లు రైతులు యస్. సతీష్ నరెందర్ శివ కుమార్ మరికొందరు తెలిపారు అయితే ఈదోపిడిలో మార్క్ ఫైడ్ సిబ్బంది హస్తం వుందనే ఆరోపణలు వినవస్తున్నాయి రైతు రాజ్యా అని చెపుతున్న (పభుత్వం అధికారులు ఈ మోసపోయిన రైతులకు ఎలా న్యాయం చేస్తుందో చూడాలి








## ఫిబ్రవరి చివరి నాటికి ప్యాక్స్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**మార్చి వరకు పి.హెచ్.సి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి**
**మంథనిలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**





**పెద్దపల్లి ప్రతినిధి జనవరి 22 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లాలో సహకార సంస్థల ఆధ్వర్యంలో చేపడుతున్న పీఎం-కుసుమ్ సోలార్ ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచాలని, ఫిబ్రవరి నెలాఖరు లోగా గ్రిడ్ కు అనుసంధానం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి ఆదేశించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి గురువారం మంథని మండలంలో విస్తృతంగా పర్యటించారు. మంథని మండలం కన్నాల గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, నాగారం గ్రామంలో ఎంపిపిఎస్, పీ.హెచ్.సి సబ్ సెంటర్ , గుంజపడుగు గ్రామంలో నిర్మాణంలో ఉన్న పీ.హెచ్.సి భవనం, జడ్పీహెచ?స్, 1 మెగా వాట్ సోలార్ ప్లాంట్ నిర్మాణం, మంథని లోని ఆర్డిఓ కార్యాలయ నిర్మాణ పనులు, జడ్పీహెచ?స్ బాలికలు, బుట్టుపల్లి లోని ఆర్ అండ్ ఆర్ పనులను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి కన్నాల పాఠశాలలో ప్రహరి గోడ, గేట్ ఏర్పాటు, మైనర్ మరమ్మత్తు పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. నాగారం గ్రామం లోని పాఠశాలలో మంజూరు చేసిన పనులు, సబ్ సెంటర్ నిర్మాణ పనులు నెల రోజుల్లో లోగా పూర్తి చేయాలని అన్నారు. గుంజపడుగు జడ్పీహెచ?స్ లో మంజూరు చేసిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ తెలిపారు.గుంజపడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రహరీ గోడ నిర్మాణ పనులు, అవసరమైన పరికరాల బిగింపు పూర్తి చేసి మార్చి నాటికీ హ్యాండ్ ఓవర్ చేయాలని అన్నారు. గుంజపడుగు లో ఫ్యాక్స్ ద్వారా ఏర్పాటు చేసే సోలార్ ప్లాంట్ పనులు పూర్తి చేసి ఫిబ్రవరి చివరి నాటికి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుతో పాటు, సమాంతరంగా విద్యుత్ రవాణా కోసం ట్రాన్స్ మిషన్ లైన్ నిర్మాణ పనులు కూడా రెండు రోజుల్లో మొదలు పెట్టాలని, దీనికి డిస్కం అధికారులు సహకరించాలని పేర్కొన్నారు. రెడ్కో, విద్యుత్ శాఖలను మంచి సమన్వయం చేస్తున్నారని డిసీఓ ను అభినందించారు.తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారిగా సహకార రంగంలో నిర్మిస్తున్న తొలి ప్రాజెక్టులు పెద్దపల్లి జిల్లాలో చేపట్టడం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నామని, అందుకు సంబంధిత అధికారులు సంకల్ప సిద్ధితో కృషి చేయాలని సూచించారు.రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఆధ్వర్యంలో నూతనంగా గోదాముల ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. బిట్టు పల్లి ఆర్ఁఆర్ కాలనీ లో పెండింగ్ పనులు యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయాలని అన్నారు. ఆర్ ఁఆర్ కాలనీ లో అంతర్గత రోడ్లు, స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డీసీఓ శ్రీమాల, రెడ్కో జిల్లా మేనేజర్ దురిశెట్టి మనోహర్, కేడీసీసీ బ్యాంకు సీఈఓ సత్యనారాయణ రావు, ఎంపిడిఓ శ్రీజ, తహశీల్దార్ అరీఫోద్దిన్, ఏడీఈ వెంకటనారాయణ, రెడ్కో డిఓ మునీందర్, ఏడీఓ లక్ష్మీకాంత్, గ్రీన్ సెక్యూర్ రమాకాంత్ , ఏఈ పి.ఆర్. అనుదీప్, విక్రమ్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గెలుపు గుర్రాలకే టిఆర్‌పి టికెట్లు

**కత్తెర' గుర్తుతో మున్సిపల్ ఎన్నికల బరిలోకి అభ్యర్థులు**
**టిఆర్‌పి సీనియర్ నాయకుడు గుండవేణ స్వామి**

**పెద్దపల్లి టౌన్ జనవరి 22 అక్షరం న్యూస్**

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగనున్న తరుణంలో పెద్దపల్లి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు మరియు కార్పొరేషన్లలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అభ్యర్థులను పోటీకి నిలుపుతున్నట్లు పార్టీ సీనియర్ నాయకులు గుండవేణ స్వామి ప్రకటించారు.జిల్లాలోని రామగుండం కార్పొరేషన్ సహా మంథని, పెద్దపల్లి, సుల్తానాబాద్ మున్సిపాలిటీలలోని అన్ని కార్పొరేటర్ మరియు కౌన్సిలర్ స్థానాలకు గెలుపు గుర్రాలకే పార్టీ బి-ఫారాలు అందజేస్తుందని, నిబద్ధత కలిగిన కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు. గురువారం పెద్దపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యావంతులు, ఉద్యమకారులు, యువత మరియు మేధావులు ఈ ఎన్నికల్లో పోటీకి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని కాంగ్రెస్, బీఆర?స్, బీజేపీ పార్టీలు ఎన్నికల ముందు అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక ప్రజలను, ముఖ్యంగా బీసీలను మోసం చేశాయని విమర్శించారు. బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ కపట ప్రేమ నటిస్తోందని, కేంద్రంలో ఉన్న బీజేపీ సైతం రిజర్వేషన్ల అంశంలో బీసీలను వంచిస్తోందని మండిపడ్డారు. ప్రజలను మోసం చేస్తున్న ఈ అగ్రకుల పార్టీలకు బుద్ధి చెప్పాలంటే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో వారిని ఓడించాలని ఆయన కోరారు. కత్తెర గుర్తుపై పోటీ చేసే టిఆర?పి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించడం ద్వారానే బీసీ, ఎస్సీ, ఎస్టీ మరియు పేద వర్గాలకు రాజ్యాధికారం సాధ్యమవుతుందని స్వామి పేర్కొన్నారు. బీసీ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తూ, రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో జిల్లా ప్రజలు కీలక పాత్ర పోషించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.




### మద్యం మత్తులో డ్రైవింగ్

**పెద్దపల్లి ప్రతినిధి జనవరి 22 అక్షరం న్యూస్**

మద్యం మత్తులో వాహనం నడుపుతూ పెద్దపల్లి ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడినా కాచాపూర్ గ్రామానికి చెందిన తీగల అజయ్ , చందపల్లి కి చెందిన పర్శ తిరుపతి, చిన్నకల్వల కు చెందిన మెరుగు సతీష్ మరియు ఖిలవనపర్తి కి చెందిన తలారి రాహుల్ అని నలుగురు వ్యక్తులను గౌరవ కోర్ట్ ముందు హాజరుపరచగా పెద్దపల్లి న్యాయమూర్తి మంజుల గారు రూ.500/- జరిమానా విధించడంతో పాటు, 2 రోజుల పాటు ట్రాఫిక్ డ్యూటీ నిర్వహించాల్సిందిగా ఆదేశాలు జారీ చేయడం జరిగింది. దానిలో భాగంగా ఈరోజు పెద్దపల్లి పట్టణంలో ట్రాఫిక్ విధులు నిర్వర్తించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో విచారణ ఎదుర్కొన్న మందుబాబులకు తీర్పుకు అనుగుణంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ సమక్షంలో కమాన్, బస్టాండ్ కూడలిలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ విధులు నిర్వర్తించారు.



## మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో పైథాన్ వర్క్‌షాప్ ప్రారంభం



**పెద్దపల్లి ప్రతినిధి జనవరి 22 అక్షరం న్యూస్**

మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో టాస్క్ వారి ఆధ్వర్యంలో "ప్రోగ్రామింగ్ ఎస్సెన్షియల్ ఇన్ పైథాన్" అంశంపై మూడు రోజుల పాటు నిర్వహించనున్న వర్క్?షాప్?ను బుధవారం ప్రారంభించారు.ఈ వర్క్?షాప్?కు రిసోర్స్ పర్సన్?గా హాజరైన రత్న ప్రియా గారు మాట్లాడుతూ, కళాశాలలో పైథాన్ ప్రోగ్రామింగ్?కు సంబంధించి అత్యాధునిక ప్రయోగశాలలు అందుబాటులో ఉండటం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి ఇవి ఎంతగానో దోహదపడతాయని తెలిపారు.కళాశాల చైర్మన్ ఎడవెల్లి నవీన్ కుమార్ గారు మాట్లాడుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు అవసరమైన ఆధునిక ప్రయోగశాలలు, మౌలిక వసతులను కళాశాలలో ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు.కళాశాల డైరెక్టర్ ఏ. నవత గారు టాస్క్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. శ్రీనివాస్ గారు మాట్లాడుతూ, విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యంగా ఇటువంటి వర్క్?షాప్?లను నిరంతరం నిర్వహిస్తూ, ఉద్యోగ నియామకాలలో తమ కళాశాల ముందంజలో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకౌంట్స్ ఆఫీసర్ పి. పవన్ కుమార్, ట్రైనింగ్ అండ్ ప్లేస్?మెంట్ ఆఫీసర్ కె. వెంకటేశ్వర్లు, వంశీ, రమ్య, అధ్యాపకులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### వాహనాలను భద్రంగా.. బాధ్యతతో నడపాలి

**-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**
**-వేములవాడలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు**
**-హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బీ గితే**



**రాజన్న సిరిసిల్ల, వేములవాడ, జనవరి - 22(అక్షరం న్యూస్):**

ప్రతి వాహనదారుడు తమ వాహనాన్ని భద్రంగా.. బాధ్యతతో నడపాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల (సడక్ సురక్ష అభియాన్) కార్యక్రమాన్ని వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ లో గురువారం జిల్లా రవాణా శాఖా ఆద్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బీ గితే హాజరై ప్రారంభించారు. ట్రాఫిక్ సిగ్నల్ రంగుల బెలూన్లను, శాంతి కపోతాలను ఎగరవేశారు. రోడ్డు భద్రతకు సంబంధించిన స్టికర్లను వాహనాలకు అతికించారు. ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమని స్పష్టం చేశారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదంలో ఇంటి పెద్ద దిక్కును కోల్పోతే ఆ కుటుంబం చాలా ఇబ్బంది పడాల్సి వస్తుందని వివరించారు. ప్రతి వాహనదారుడు ఓవర్ స్పీడ్ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. ట్రాక్టర్ డ్రైవర్లు జాగ్రతగా నడపాలని పేర్కొన్నారు. మహాశివరాత్రి సందర్భంగా వేములవాడ కు వచ్చే రహదారులకు మరమ్మత్తు చేయిస్తున్నామని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ పెట్టుకోవాలని, హెల్మెట్ ధరించని వారికి పెట్రోల్ బంక్ యజమానులు సామాజిక బాధ్యతగా పెట్రోల్ పోయవద్దని కోరారు. శివరాత్రి సందర్భంగా ఆటో డ్రైవర్లు వివిధ ప్రాంతాలు, రాష్ట్రాల నుంచి వచ్చే యాత్రికులు, భక్తులను క్షేమంగా గమ్యం చేర్చాలని సూచించారు. అనంతరం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. వాహనాలు అతివేగంగా నడపవద్దని, మొబైల్ చూస్తూ వాహనాలు నడపవద్దని, స్కూల్ ఆటోల్లో పరిమితికి మించి విద్యార్థులను తీసుకువెళ్ళవద్దని సూచించారు. ఎక్కువగా రోడ్డు ప్రమాదాల్లో ద్విచక్ర వాహనదారులు, ఆటో వారికి ఇబ్బంది అవుతుందని తెలిపారు. నో హెల్మెట్.. నో పెట్రోల్ జిల్లాలో పకడ్బందీగా అమలు చేస్తున్నామని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పిలుపునిచ్చారు. బ్లాక్ స్పాట్స్ గుర్తించి నివారణకు కృషి చేస్తున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారిని మొదటి గంటలో దవాఖనకు తరలించిన వారికి రహవీర్ పథకం కింద రూ.25 వేల ఆర్థిక సహాయం అందిస్తామని వెల్లడించారు. ఎస్పీ మహేష్ బీ గితే మాట్లాడుతూ హై స్పీడ్, డ్రంక్ అండ్ డ్రైవ్ తోనే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. పరిమితికి మించి ప్రయాణీకులను వాహనాల్లో తీసుకువెళ్ళవద్దని సూచించారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాల, రోడ్డు ప్రమాదాల సమాచారం ఆటో డ్రైవర్లు ఇవ్వాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఏఎస్పీ రుత్విక్ సాయి, ఆర్డీఓ రాధాభాయి, జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్, ఎంవీఐ వంశీధర్, ఆర్టీఏ సభ్యుడు సంగీతం శ్రీనాథ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ రాకేశ్, సిరిసిల్ల, వేములవాడ డిపో మేనేజర్లు ప్రకాష్ రావు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ఓటరు జాబితా సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

**మల్కాజిగిరి, ,(తెలంగాణకేసరి):**

ఓటరు జాబితా సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మనుచౌదరి సూచించారు. గురువారం మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో, ఓటరు జాబితా అనుసంధాన ప్రక్రియ పురోగతి పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా మ్యాపింగ్ ప్రక్రియలో రాష్ట్రంలోనే మన జిల్లా చివరి స్థానంలో ఉందని, ఈ నెలాఖరు వరకు ప్రక్రియలో ప్రత్యేక శ్రద్ద వహించి పురోగతి సాధించాలని సూపర్ వైజర్లకు సూచించారు. ఈ అనుసంధాన ప్రక్రియను 20 నుంచి 40 శాతం వరకు పెంచాలని ఆయన ఏఇఆర్ ఓలకు సూచించారు.ఓటరు జాబితాకు అనుగుణంగా సవరించే మ్యాపింగ్ ప్రక్రియలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే సంబంధితులను సస్పెండ్ చేస్తామని ఆయన హెచ్చరించారు. తమ బిఎల?లతో సమావేశమై, వారికి ఈ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాల్సిన బాధ్యత సూపర్ వైజర్లదే అన్నారు.మ్యాపింగ్ ప్రక్రియపై సింగిల్ నెంబరు శాతం ఉండడానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. బిఎ ల?లు వైద్య, వ్యక్తిగత కారణాల వల్ల హాజరు కాని వారి స్థానంలో చురుకుగా పని చేసే వారిని నియమించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎఈఆర? లు పూర్తి బాధ్యత తీసుకొని సూపర్ వైజర్ల కు, బిఎల?లకు రోజువారి లక్ష్యాలను ఇచ్చి ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన సూచించారు. బిఎల?లతో ఇంటింటికి వెళ్లి ప్రత్యక్షంగా పరిశీలన చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మల్కాజిగిరి డిప్యూటి కమీషనర్ జకీయా సుల్తానా, మల్కాజిగిరి ఆర్డిఓ శ్యాంప్రకాష్, మల్కాజిగిరి తహసీల్దార్ సీతారామ్,అల్వాల్ తహసీల్దార్ శ్రీరాములు,అల్వాల్ డీసీ భోగేశ్వర్లు, అల్వాల్ ఏఎంసీ యాదగిరి, మల్కాజిగిరి ఏఎంసీ దయానంద్, 41 మంది సూపర్వైజర్లు పాల్గొన్నారు.



## నేటి నుండి (జనవరి 23) ఖమ్మంలో

# పి డి యస్ యూ రాష్ట్ర 23వ మహాసభలు ప్రారంభం.....

- కాంపాటి పృథ్వీ పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు
- ఎస్. అనిల్ పి డి యస్ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 22 (అక్షరం న్యూస్)

పి డి యస్ యూ తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలు ఖమ్మం పట్టణంలో జనవరి 23, 24,25 తేదీలలో జరగబోతున్నాయని సభల విజయవంతం కై విద్యార్థులు తరలిరావాలని పి డి యస్ యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ . అనిల్ పిలుపునిచ్చారు. శుక్రవారం రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో పి డి యస్ యూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిడి యస్ యూ ఐదు దశాబ్దాలుగా సమరశీల పోరాటాలు నిర్వహిస్తూ ఎందరికో విప్లవ చైతన్యాన్ని అందించిందని, హాస్టల్ సమస్యల నుంచి యూనివర్సిటీ సమస్యల దాకా హై స్కూల్ నుంచి వృత్తి విద్యా కళాశాలల దాకా ఎన్నో పోరాటాలు చేసి విద్యార్థులకు బాసటగా నిలిచిందని అన్నారు. అవినీతి అక్రమాలను నిలదీసి ప్రభుత్వాలను నిగ్గదీసిందని అన్నారు. విద్యారంగానికి శాస్త్రీయ విజ్ఞాన,వెలుగులు అందించాలని విద్యార్థులు సమాజంతో అనుసంధానంగా జీవించాలనే లక్ష్యంతో పి డి యస్ యూ పని చేసిందని అన్నారు. ఎన్నో త్యాగాలకు చిరునామాగా నిలిచిన పి డి యస్ యూ సంస్థ తన 23వ రాష్ట్ర మహాసభలను ఖమ్మంలో 2026 జనవరి 23 24,25తేదీలలో జరుపుకోబోతుందని ఈ సభలు ఒక చారిత్రక నేపథ్యంతో జరుగుతున్నాయని విద్యార్థులు,ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు ఈ సభలను విజయవంతం చేయాలని వారు కోరారు. మూడు రోజులపాటు జరిగే ఈ సభలు మొదటి రోజు మధ్యాహ్నం 12 గంటలకు జడ్పీ సెంటర్ నుండి మయూరి సెంటర్ వరకు విద్యార్థి ప్రదర్శన అనంతరం భక్త రామదాసు కళాక్షేత్రం (జార్జిరెడ్డి నగర్) లో బహిరంగ సభ ఉంటుందని ఈ సభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, ప్రజా కవి జయరాజు పాల్గొని ప్రసంగిస్తారని,రెండవ రోజు ప్రారంభమయ్యే ప్రతినిధుల సభలో ప్రారంభ ఉపన్యాసం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ తొలి పలుకులు ప్రముఖ విద్యావేత్త ఐ వి రమణ రావు, వక్తలు టిపిటిఎఫ్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ఆహ్వాన సంఘం అధ్యక్షులు వి.మనోహర్ రాజు ప్రసంగిస్తారని తెలిపారు. సాయంత్రం 6 గంటలకు ఫాసిజం-ప్రతిఘటన- విద్యార్థుల కర్తవ్యాం అనే అంశంపై రాజకీయ విశ్లేషకులు పరకాల ప్రభాకర్ ప్రసంగిస్తారని, కల్చరల్ ప్రోగ్రాం ప్రారంభికులు గుమ్మడి నరసయ్య సినీ దర్శకులు పరమేష్, స్వచ్ఛమైన పల్లె ప్రేమ కథ చిత్రం రాజు వెడ్స్ రాంబాయి సినిమా దర్శకులు కాంపాటి సాయిలు పాల్గొంటారని తెలిపారు. మూడవరోజు విద్యారంగం సంక్షోభం అనే అంశంపై వైస్ ప్రిన్సిపాల్ ఆర్ట్స్ కళాశాల ఓయూ ప్రొఫెసర్ కొండా నాగేశ్వరరావు, శాస్త్రీయ దృక్పథం విద్యార్థుల కర్తవ్యం పి డి యస్ యూ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ ఎల్ పద్మ పాల్గొని బోధిస్తారని తెలిపారు. పత్రికా విలేకరుల సమావేశంలో పి డి యస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరేందర్, ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి. లక్ష్మణ్, వి వెంకటేష్, పి డి యస్ యూ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు వినయ్, డి శ్రీమంత్, సాదిక్,హరీష్,అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రాన్ని

# సందర్శించిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య






జనగామ జిల్లా/ రఘునాధపల్లి/( అక్షరం న్యూస్) జూన్ 22:

వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రాన్ని గురువారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి శాస్త్రవేత్తలతో సమావేశమై, వ్యవసాయ పరిశోధనల ప్రగతి, రైతులకు అందిస్తున్న సాంకేతిక సహాయం, కొత్త పంటల అభివృద్ధి తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రధానంగా పత్తి, వరి వంటి అవసరమైన పంటల సాగు వివరాలు, పంటలు లాభసాటిగా ఉండేందుకు అనుసరించాల్సిన పద్ధతులపై శాస్త్రవేత్తల నుంచి వివరాలు తెలుసుకున్నారు. అనంతరంవరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూఈ ప్రాంతంలోని రైతుల అవసరాలకు అనుగుణంగా పరిశోధనలను మరింత ప్రయోజనకరంగా రూపొందించాలని, శాస్త్రవేత్తలు--రైతుల మధ్య సమన్వయం మరింత బలోపేతం కావాలని సూచించారు. వ్యవసాయ రంగం బలోపేతం కావాలంటే పరిశోధన ఫలితాలు నేరుగా రైతుల వరకు చేరాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అలాగే వరంగల్?లోని టెక్స్టైల్ రంగానికి అనుసంధానంగా ఇక్కడ పండించిన పత్తిని వినియోగించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఉద్యానవన పంటలైన మిర్చి, మామిడి, పసుపు, పత్తి తదితర పంటలపై పరిశోధనలు వరంగల్ ప్రాంతంలో జరిగేలా ప్రతిపాదనలు అందిస్తే, వాటిని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి అమలు అయ్యేలా కృషి చేస్తానని ఎంపీ స్పష్టం చేశారు. రాష్ట్రంలో పండిస్తున్న పత్తి, వరి అవశేషాలను తగలబెట్టకుండా నేలలోనే కలియదున్ని సేంద్రియ ఎరువుగా మార్చే విధంగా షెడ్డర్ తో పాటు మల్చర్ లను రైతులకు అందుబాటులో తీసుకువచ్చే విధంగా కృషి చేస్తానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ ఉమా రెడ్డి, అగ్రికల్చర్ కాలేజీ ప్రిన్సిపల్ రవీందర్ నాయక్, శాస్త్రవేత్తలు, మాజీ కార్పొరేటర్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

# విషాదంలో అండగా నిలిచిన మానవీయ మనసులు..!

- **బాధిత కుటుంబానికి శ్రీ సీతారామ సేవా సమితి తక్షణ సహాయం**



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

అవసరంలో ఉన్నవారిని ఆదుకోవడమే నిజమైన సేవ అన్న నినాదాన్ని ఆచరణలో చూపిస్తున్న... శ్రీ సీతారామ సేవా సమితి మరోసారి తన సేవా దృక్పథాన్ని చాటుకుంది.

పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీ ఆటోనగర్?కు చెందిన నిరుపేద వృద్ధురాలు కనకం దుర్గమ్మ అనారోగ్యంతో బుధవారం గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. కుటుంబాన్ని విషాదం కమ్ముకున్న ఈ తరుణంలో, ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీలోని శ్రీ సీతారామ సేవా సమితి మానవీయ స్పందనతో బాధితుల చెంతకు చేరింది. వృద్ధురాలి మృతితో ఆర్థికంగా ఇబ్బందుల్లో పడిన కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న వెంటనే, శ్రీ సీతారామ సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ స్పందించి తక్షణ సహాయాన్ని అందించారు. సేవా సమితి తరఫున రూ.3,000ల ఆర్థిక సాయం, అలాగే కంది సుజాత అందించిన రూ.2,000ల అదనపు సహాయాన్ని సమితి సభ్యుడు దొమ్మేటి శేఖర్ ద్వారా కుటుంబ సభ్యులకు అందజేశారు. విషాదంలో ఉన్న కుటుంబానికి ధైర్యం చెప్పడమే కాకుండా, వారి అవసరాలకు చేయూతనిచ్చిన ఈ సామాజిక సేవా కార్యక్రమం సమాజంలో మానవీయ విలువలకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచిందని పలువురు కొనియాడారు. నిరుపేదల కష్టాల్లో అండగా నిలిచే ఈ తరహా కార్యక్రమాలు సమాజానికి స్ఫూర్తినిచ్చే ఉదాహరణలుగా నిలుస్తున్నాయని స్థానికులు ప్రశంసించారు.

## వ్యకాస క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్ఐ రామారావు...



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 22 /వైరా ( అక్షరం న్యూస్)

వ్యవసాయ కార్మిక సంఘం వైరా రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరిణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గురువారం వ్యవసాయ కార్మిక సంఘం నూతన సంవత్సరం 2026 క్యాలెండర్ ను వైరా పుష్పాల రామారావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస? పుష్పాల రామారావు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో వ్యవసాయ కార్మికులకు ఉపాధి అవకాశాలు, వేతనాలు పెరగాలని, గంతం కంటే మెరుగైన జీవన పరిస్థితులు ఏర్పడాలని ఆకాంక్షించారు. ఆకర్షణీయంగా నూతన సంవత్సర క్యాలెండర్ ముద్రించిన వ్యవసాయ కార్మిక సంఘాన్ని అభినందించారు. వ్యవసాయ కార్మికుల హక్కుల సాధన కోసం సంఘం చేపడుతున్న కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణ, వైరా మండల అధ్యక్షులు బాణాల శ్రీనివాసరావు, మండల కార్యదర్శి తూము సుధాకర్, సిఐటియూ జిల్లా నాయకులు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, వైరా మండల కన్వీనర్ బాజోజు రమణ, ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత, వైరా మండల అధ్యక్షురాలు బాణాల వెంకటరావమ్మ, తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, నాయకులు కొంగర సుధాకర్, పాసంగులపాటి చలపతిరావు, కౌలు రైతుల సంఘం నాయకులు యనమద్ది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కోడ్" కూయకముందే ప్రచారాలు



రాజన్న సిరిసిల్ల, జనవరి -22 (అక్షరం న్యూస్):

మున్సిపల్ ఎన్నికలకు అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయకముందే సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికలలో బరిలో దిగే నాయకులు ఆత్రుతతో ఎన్నికల “కోడ్” (అధికారిక ప్రకటన) రాకముందే “ఎన్నికల ప్రచారం” విస్తృతంగా చేపడుతున్నారు. మాజీ కౌన్సిలర్లతో పాటు నూతన ఆశవాహులు సైతం ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. ముందస్తు పార్టీ ఫ్లెక్సీలు వెలిశాయి. కొందరు లీడర్లు ప్రతి గడపగడపకు తిరుగుతూ “క్యాలెండర్లు లడ్డూలు”పంచుతూ తమ వార్డు ప్రజలను ఆకట్టుకుంటున్నారు. ముసలి, ముతక, చిన్నారులను సైతం పలకరించుకుంటూ ఆప్యాయంగా మాట్లాడుతున్నారు. చరవాణిలో ప్రతిరోజు స్టేటస్ లలో ప్రచారాలు జోరుగా సాగిస్తున్నారు. ఇటీవల సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించి విజేతలకే కాకుండా ప్రతి ఒక్కరికి బహుమతులు పంచడం వెనుక ఎన్నికల పరమార్ధం ఉందని కొందరు అనుకుంటున్నారు. క్రికెట్ పోటీలు, ఆటల పోటీలను కూడా నిర్వహించారు. ఎన్నడూ లేని విధంగా మంచినీటి సరఫరా ఉండాలని బోర్లను సైతం మరమత్తులు చేయించారు. ఎన్నికలు రాకముందే ఇలా చేస్తే ఎన్నికల సమయంలో ఇంకెంత జోరుగా ప్రచారాలు విందులు, వినోదాలు పంచుతారో ఎవరెవరికి ఎంత లబ్ది చేకూరుతుందోనని వార్డు ప్రజలు ఆశతో ఎదురు చూడటం వారికి అలవాటుగా మారింది. ఏదేమైనా గెలిచిన అభ్యర్థులు తాము ఖర్చు పెట్టింది వడ్డీతో సహా రాబట్టుకోకుండా వార్డును అభివృద్ధి చేస్తే చాలని రాజకీయ విశ్లేషకులు ఆశిస్తున్నారు.

## ఇనపనూరి వెంకమ్మకు ఘన నివాళులర్పించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు. సర్పంచ్..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 22/తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ మండల కుర్నవల్లి గ్రామ లో తూర్పు ఎస్సీ కాలనీ చెందిన ఇనపనూరి వెంకమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె గురువారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కుర్నవల్లి గ్రామ సర్పంచ్ ఎక్కిరాల శేషమ్మ , ఉపసర్పంచ్ ఇనుపనూరి సుహాసిని బాబు , కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు వెంకట కోటారెడ్డి (బాబు రెడ్డి)శ్రీనివాస్ రెడ్డి , సత్యనారాయణ రెడ్డి గుర్రాల గోపాల్ రెడ్డి , బీఆరస్ నాయకులు శివారెడ్డి చలపతి రెడ్డి వారు పార్థివదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# ఉద్యమకారుల కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది





- మాజీ ఎంపీ నామ
- వైరా, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గాల్లో పలు కుటుంబాలకు మాజీ ఎంపీ నామ పరామర్శ..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి/ 22 (అక్షరం న్యూస్)

తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం

మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం నాడు వైరా, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటించిన ఆయన పలు కుటుంబాలను పరామర్శించారు. అందులో భాగంగా ముందుగా కారేపల్లి మండల వాస్తవ్యులు, మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, జడల వెంకటేశ్వర్లు మృతి చెందిన విషయం తెలిసిందే, ఈ సందర్భంగా వారి నివాసానికి వెళ్లి వారి సతీమణి మాజీ ఎంపీటీసీ జడల వసంత, కుమారుడు జడల కళ్యాణ్ తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు, అధైర్యపడొద్దు అండగా ఉంటామన్నారు. ఆయనతో తనకు ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ వారు మన మధ్య లేకపోవటం పార్టీకి తీరని లోటని మాజీ ఎంపీ నామ పేర్కొన్నారు. అనంతరం కారేపల్లి మండలం గాదపాడు గ్రామంలో పార్టీ సీనియర్ నాయకులు దాచెపల్లి కృష్ణారెడ్డి బుధవారం నాడు మరణించిన విషయం తెలుసుకుని ఆ గ్రామానికి వెళ్లి వారి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు అలానే రఘునాథపాలెం మండలం, చింతగుర్తి గ్రామంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్, దిశా కమిటి మాజీ సభ్యులు మెంటెం రామారావు మాతృమూర్తి శకుంతుల దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు అనంతరం అక్కడ నుండి ఖమ్మం చేరుకొని వీడియోస్ కాలనీ నందు ఇటీవల మరణించిన మోతుకూరి పుల్లయ్య నివాసానికి వెళ్లి వారి కుమారుడు గోపాలరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీ నామ వెంట రఘునాథపాలెం మండల పార్టీ అధ్యక్షుడు వీరు నాయక్, కార్పొరేటర్ జ్యోతిరెడ్డి, నాయకులు తాతా వెంకటేశ్వర్లు, కొంటెముక్కల వెంకటేశ్వర్లు, పిన్ని కోటేశ్వరరావు, కనకమేడల సత్యనారాయణ, మోరంపూడి ప్రసాద్ రావు, గొడ్డేటి మాధవరావు, ముత్యాల సత్యనారాయణ, వున్నం వీరేందర్, రమేష్, రావూరి శ్రీను, బత్తుల శ్రీను, డి రవీందర్, మోతుకూరి పాపారావు, సిరిపురపు సంపత్, కనకమేడల గోపాల కృష్ణమూర్తి, వెంగళం శ్రీను, వాకదాని కోటేశ్వరరావు, అన్వేష్, కనగళ్ళ శ్రీకాంత్, రామకృష్ణ, నునావత్ రవి, లక్ పతి, రేగళ్ల కృష్ణప్రసాద్ లతో పాటు స్థానిక నాయకులు, తదితరులు ఉన్నారు.





# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం





- ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సింగరేణి ఏరియా హాస్పటల్?లో ఏర్పాటు చేస్తున్న క్యాథ్ ల్యాబ్ సెంటర్ పనులను గురువారం లిరామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ జీఎం లలిత్ కుమార్ గతో కలిసి పరిశీలించారు. పనుల పురోగతిని అడిగి తెలుసుకుని, నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, క్యాథ్ ల్యాబ్ ప్రారంభమైతే రామగుండం పరిసర ప్రాంతాల ప్రజలు గుండె సంబంధిత చికిత్సల కోసం కరీంనగర్, హైదరాబాద్?కు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే మెరుగైన వైద్యం పొందవచ్చని తెలిపారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ రాకపోకలకు సౌలభ్యంగా ఉండేలా హాస్పటల్?కు రెండు ప్రవేశ మార్గాలు ఉండాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అనుగుణంగా మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు మహంకాళి స్వామి గట్ల రమేష్ ఆస్పత్రి సిబ్బంది వైద్యులు అడిషనల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం కప్ 2026 క్రీడలు ప్రారంభించిన కేజీ సిరిపురం సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాస్...



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 22 వైరా(అక్షరం న్యూస్)

వైరా మండలం సిరిపురం కేజీ గ్రామంలో

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో గ్రామ సర్పచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు సీఎం కప్ పోటీలను ప్రారంభించి పోటీలు నిర్వహించారు. అనంతరం సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ సీఎం కప్ ముఖ్య ఉద్దేశం గ్రామీణ ప్రాంతాలలో క్రీడారంగంలో నైపుణ్యం కలిగిన విద్యార్థులను గుర్తించడం జరుగుతుంది. వారి ప్రతిభను గుర్తించిన అనంతరం నియోజకవర్గస్థాయి, జిల్లా స్థాయిలో,రాష్ట్రస్థాయిలో, జాతీయ స్థాయిలో పోటీలకు ఎంపిక చేసి వారిని ఇంటర్నేషనల్ స్థాయికి తీసుకు వెళ్లడనికి సీఎం కప్ ముఖ్య ఉద్దేశమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ మట్టూరి వెంకటేశ్వరరావు,ఉప సర్పంచ్ పుష్పవతి,మాజీ సర్పంచ్ తాటి వెంకటేశ్వర్లు, కామినేని శ్రీనివాసరావు, దరిపల్లి నారాయణ, నాంచారీ, తిరపతిమ్మ, కాటమ్మ, మున్నా, పంచాయతీ కార్యదర్శి నాగ శేష రెడ్డి, పాఠశాల కమిటీ చైర్మన్ ఇనపనూరి కృష్ణమ్మ, జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ హెచ?ం సూర్య కుమారీ, పీటీ సభాన,గ్రామ పెద్దలు పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## 25న జరిగే గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం మహాసభకు రావాలని డి ఎం ఎచ్ ఓ, తుమ్మల యుగంధర్‌కి ఆహ్వానం

- ఆహ్వానించిన జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు,
- ఉపాధ్యక్షులు నారపోగు సుదర్శన్, మణి కుమార్.



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 22 (అక్షరం న్యూస్)

ఈనెల 25న ఖమ్మం జిల్లా కేంద్రంలో నిర్వహించే గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం మహాసభకు ముఖ్యఅతిథిగా రావాలని తుమ్మల యుగంధర్, వైద్యాధికారి రామారావు ని.సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆహ్వానం అందజేశారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ని కలిసి జిల్లా మహాసభకు తప్పకుండా రావాలని జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 25న గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో జరిగే మహాసభ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గ్రామీణ వైద్యులకు శు భాకాంక్షలు,అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వై ద్యుల సంక్షేమ సంఘం జిల్లా నాయకులు, నారపోగు సుదర్శన్, మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ అనుబంధ కార్పొరేషన్ల పనితీరు పై మంత్రి తుమ్మల సమీక్షా సమావేశం...



హైదరాబాద్: ఖమ్మం జనవరి 22 (అక్షరం న్యూస్)

హైదరాబాద్ :సచివాలయం లో గురువారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తన శాఖ లోని వ్యవసాయ అనుబంధ కార్పొరేషన్ ల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు ఇతర పాలన వ్యవహారాల పై అధికారులతో,కార్పొరేషన్ చైర్మన్ల తో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ట త్మకముగ వ్యవసాయ రంగం కు అధిక నిధులు కెటాయిస్తుందని అందుకు అనుగుణంగా వార్షిక ప్రణాళిక లు ఏర్పాటు చేసుకొని రైతులకు మేలు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు గారు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థలో ఇక ఆస్తిపన్ను వస్తువుల్లో వేగం పెంచండి



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఆర్థిక సంవత్సరం ముగింపు సమీపిస్తున్నం దున ఆస్తి పన్ను వసూళ్లలో వేగం పెంచి నూరు శాతం లక్ష్యాన్ని సాధించాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ అన్నారు. వార్డు అధికారులు , సహాయకులు , సిబ్బందితో గురువారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ భారీ బకాయలు ఉన్న వ్యక్తులు , సంస్థలపై మొదటగా దృష్టి సారించాలని అన్నారు. అలాగే నీటి సరఫరా ఛార్జీలు , ట్రేడ్ లైసెన్స్ రుసుం లు కూడా లక్ష్యం ప్రకారం వసూలు చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల డేటా క్షేత్ర స్థాయిలో సేకరించి ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు . ఇటీవల కొంత మంది పేదలకు స్థలాల పట్టాలు ఇచ్చిన నేపథ్యంలో వారు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి వీలుగా ఎల్ టూ కేటగిరీ నుండి ఎల్ వన్ కు మార్చాలని అన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ పై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ప్రతి స్వచ్ఛ వాహనం డి ఆర్ సి కేంద్రానికి వెళ్ళాలని అన్నారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో మరుగు దొడ్లు , నీటి సరఫరా , లైటింగ్ , ర్యాంప్ తదితర అవసరమైన వసతులు కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ ఎస్ . ఇ. గురువీర , ఇ . ఇ. పి. వి. రామన్ , సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు , అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు , ఎ సి పి . శ్రీ హరి , డి . ఇ లు షాభాజ్ , శాంతి స్వరూప్ , జగదీష్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఏదులాపురం లక్ష్యం.. 'నంబర్ వన్' సంకల్పం..





- కాంగ్రెస్‌ను గెలిపించండి.. ఏదులాపురం ప్రగతికి మంత్రి పొంగులేటి గ్యారెంటీ..
- అభివృద్ధిలో 'పాలేరు' రాష్ట్రానికే దిక్సూచి కావాలి..
- నారీ శక్తికి నీరాజనం.. పాలనలోనూ మహిళలకే అగ్రతాంబూలం..
- రూ. 62.77 లక్షల సీఎంఆర్?ఎఫ్ చెక్కుల పంపిణీలో తుంబూరు దయాకర్ రెడ్డి

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 22 (అక్షరం న్యూస్)

ఖమ్మం : పాలేరు నియోజకవర్గ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అడుగులు వేస్తున్నారని, రాబోయే రోజుల్లో ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే 'నంబర్ వన్' గా తీర్చిదిద్దేందుకు మంత్రి పొంగులేటి కృషి చేస్తున్నారని ఆయన క్యాంపు కార్యాలయ ఇన్?చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఖమ్మం నగరంలోని శ్రీనగర్ కాలనీలో మంత్రి క్యాంపు కార్యాలయంలో ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్?ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు.

### 178 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ..

ఖమ్మం రూరల్ మండలంలోని 105 మంది లబ్ధిదారులకు రూ. 32,63,000 విలువైన చెక్కులను, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 73 మంది లబ్ధిదారులకు రూ. 30,14,000 విలువైన చెక్కులను అందజేశారు.

### అభివృద్ధి బాధ్యత మంత్రి పొంగులేటిది..

ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఏదులాపురంలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తే, ఆ ప్రాంతాన్ని రాష్ట్రం యావత్తు గర్వించేలా అభివృద్ధి చేసే బాధ్యతను మంత్రి పొంగులేటి స్వయంగా తీసుకుంటారని భరోసా ఇచ్చారు.

### మహిళా సాధికారతకు కాంగ్రెస్ కృషి..

మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త నిర్వచనం చెబుతోందని దయాకర్ రెడ్డి కొనియాడారు. బస్సుల్లో ఉచిత ప్రయాణంతో ఆగకుండా, 'స్త్రీ శక్తి' పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల నిర్వహణ బాధ్యతలను సైతం మహిళలకే అప్పగించిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. కేవలం ఓటర్లుగానే కాకుండా, మహిళలను పాలకులుగా చేయాలన్న సంకల్పంతోనే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో చైర్మన్ సీట్లలో మెజారిటీ స్థానాలను వారికే రిజర్వ్ చేసినట్లు గుర్తుచేశారు. ఆపదలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సెల్ టవర్ నిర్మాణ పనులను అడ్డగించిన గ్రామస్తులు..

- మా సమాధుల పైన సెల్ టవర్ నిర్మాణం చేసుకోండి..
- అంటూ నిరసన తెలిపిన గ్రామస్తులు..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి /22 వైరా (అక్షరం న్యూస్)

వైరా మండలం కేజీ సిరిపురం గ్రామంలోసెల్ టవర్ నిర్మాణానికి ఎటువంటి అనుమతులు లేకుండా గృహాల మధ్యలో నిర్మిస్తుండగా గ్రామ ప్రజలు సెల్ టవర్ ని వ్యతిరేకిస్తూ పలుమార్లు పనులను అడ్డగించారు అయినా గాని వారు ఇవేమీ పట్టనట్టుగా గ్రామ ప్రజల ప్రాణాలతో చలగాటాలు ఆడుకుంటూ నిర్మాణ పనులను మళ్లీ మొదలుపెట్టారు.గ్రామస్తులు నిర్మాణ పనుల విషయాన్ని



తెలుసుకొని గ్రామ ప్రజలందరూ ఒక్కటయి సెల్ టవర్ నిర్మాణ వద్దకు వెళ్లి నిర్మాణానికి తీసిన గుంటలలో దిగి నిరసన తెలిపి మా సమాధులపై మీరు సెల్ టవర్ నిర్మించుకోండి అంటూ కుంటలో దిగి ఆందోళన చేశారు.



కొద్దిసేపు గ్రామం ఉద్రిత వాతావరణం చోటుచేసుకుంది. అనంతరం స్థానిక ఎస? పుష్పాల రామారావు వచ్చి గ్రామస్తులకి నచ్చజెప్పి కొద్ది రోజులు పనుల్ని ఆపమని సెల్ టవర్ నిర్మాణ యజమానులకు చెప్పగా గ్రామస్తులు ఆందోళనను విరమించుకున్నారు.





# వైరా మున్సిపాలిటీ మూడో వార్డు బరిలో తోటకూర గోపి





- వైరా పుర ప్రజల ఎంతో సుపరిచితుడు
- ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ వీరాభిమాని....
- వైరా నియోజకవర్గ యువజన
- కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోటకూర గోపి

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 22 వైరా (అక్షరం న్యూస్)

వైరా పురపాలక ఎన్నికల్లో మూడో వార్డు

నుంచి పోటీకి సిద్ధమంటున్న వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోటకూర గోపి గత పది ఏళ్లలో కాంగ్రెస్ పార్టీకి విధేయుడుగా పనిచేస్తూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అభిమానిగా, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ , జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ , వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఎన్నో ఉద్యమాలు రాస్తారోకోలు నిర్వహించి పార్టీ అధికారంలోకి రావడానికి తన వంతుగా కృషి చేశారు. ఆనాడు ప్రతిపక్షంలో గత ప్రభుత్వం పై వినూత్న పోరాటం చేసి ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ఆనాటి ప్రభుత్వాలపై పోరాటం చేసిన నాయకత్వం ఉన్న వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోటకూర గోపి ఈనాడు అతనికి అవకాశం వస్తుంది. మూడో వార్డు ప్రజలు గోపి అన్న నువ్వుంటే మాకు ఎంతో అండగా ఉంటుందని చిన్న వయసులోనే ప్రజలు మనల్ని పొంది ప్రజా ఆదరణ పొంది ప్రజలు మా వార్డులో పోటీ చేయాలి గోపిని ఒత్తిడి చేస్తున్నారు. దానికి అనుగుణంగా ప్రజా అభిప్రాయానికి అనుగుణంగా ఈరోజు గోపన్న ఒక నిర్ణయానికి వచ్చి మూడవ వార్డు నుంచి పోటీ చేయడానికి నేను సిద్ధంగా ఉన్న మీ అందరికీ సేవ చేసే భాగ్యం నాకు మీరు కల్పిస్తున్నందుకు మీకు ప్రత్యేకమైన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతూ..డిప్యూటీ సీఎం,

స్థానిక ఎమ్మెల్యే వారు అవకాశం కల్పిస్తే పోటీలో నిలబడేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు.



## ఆమె లేకపోయినా ఆమె కళ్ళు సజీవం

- విషాదంలోనూ మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం

జోక్ నగర్ ఎన్టిపిసి జనవరి 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్



పెద్దపల్లి జిల్లా కమాన్?పూర్ మండలం పేరపల్లి గ్రామానికి చెందిన తీకుట్ల లక్ష్మి (50) బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. ఇంటి పెద్దను కోల్పోయిన తీవ్ర దుఃఖంలోనూ, ఆమె కుటుంబ సభ్యులు తీసుకున్న మహోన్నత నిర్ణయం మండలమంతటా స్పూర్తిని నింపింది. గురువారం లక్ష్మి నేత్రాలను దానం చేసి ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించారు.లక్ష్మి నేత్రాలను దానం చేస్తే ఇద్దరికి చూపు వస్తుందని, ఆమె చూపు శాశ్వతంగా జీవిస్తుందని సదాశయ ఫౌండేషన్ జిల్లా గౌరవ సలహాదారులు దేవీ లక్ష్మినర్సయ్య కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. దీంతో భర్త మొగిలి, కుమారులు--కోడళ్లు వెంకటేష్--సతీశ్వన, రాహుల్--ప్రవళిక, కూతురు--అల్లుడు అనిత--ఆదిత్య ముందుకు వచ్చి నేత్రదానానికి అంగీకరించారు.ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో మృతురాలి నేత్రాలను సేకరించి హైదరాబాద్?కు తరలించారు. ఈ సందర్భంగా కన్నాల మాజీ ఎంపీటీసీ దేవి స్రవంతి లక్ష్మినర్సయ్య, విషాదంలోనూ మానవత్వాన్ని చాటిన కుటుంబ సభ్యులను అభినందించి, ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ సర్టిఫికెట్?ను అందజేశారు.నేత్రదాత కుటుంబాన్ని సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు సానా రామకృష్ణా రెడ్డి, నూక రమేష్, మారెల్లి రాజిరెడ్డి, లగిశెట్టి చంద్రమౌళి, భీష్మాచారి, కే.ఎస్. వాసు, అనంతరాములు, కవిత, గంద్ర వెంకటరమణ తదితరులు అభినందించారు. లక్ష్మి అకాల మరణంపై ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## కలెక్టర్ అనుదీప్ ను కలిసిన సిరిపురం కేజీ గ్రామ ప్రజలు..

- రెండు రోజుల్లో కలెక్టర్ అనుదీప్ సమస్యని పరిష్కరిస్తా అని హామీ ఇచ్చారు..
- స్థానిక అధికారులకు ఫోన్ ద్వారా సెల్ టవర్ నిర్మాణాన్ని ఆపి స్థలాన్ని మార్చండి అని ఆదేశాలు జారీ చేశారు.



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 22 వైరా (అక్షరం న్యూస్)

ఖమ్మం జిల్లా వైరా కేజీ సిరిపురం గ్రామంలో అనుమతులు లేకుండా సెల్ టవర్ నివాస గృహాల మధ్య నిర్మాణం చేపట్టారు. గ్రామ ప్రజలు సెల్ టవర్ నిర్మాణానికి నిరాకరించి నిర్మాణాన్ని నిలిపివేయాలని పలుమార్లు నిరసన తెలిపారు. ఏమి పట్టినట్టుగా సెల్ టవర్ నిర్మాణం చేపట్టారు.గ్రామస్తులు ఆగ్రహంతో సెల్ టవర్ నిర్మాణం కోసం తీసిన గుంటలో దిగి నిరసన తెలిపారు అనంతరం స్థానిక ఎస్సై పుష్పాల రామారావు వచ్చి స్థానికులకు నచ్చచెప్పి నిర్మాణ పనుల్ని ఆపారు. అనంతరం గ్రామస్తులు ఖమ్మం కలెక్టర్ అనుదీప్ ని కలిసి వారి గూడుని వెలవొచ్చుకున్నారు. అనంతరం కలెక్టర్ స్థానిక తాసిల్దార్ కి మరియు అధికారులకు ఫోన్లో తక్షణమే సెల్ టవర్ స్థలాన్ని మార్చండి అంటూ ఆదేశాలు ఇచ్చారు. గ్రామస్తులు కలెక్టర్ మాట విన్న వెంటనే చాలా ఆనందపడ్డారు. ఈ కార్యక్రమంలో కామినేని శ్రీనివాసరావు, మొరంపూడి మధు, దుప్పటి గోపి, బండ్ల అశోక్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేడు టిఆర్ స్ ముఖ్య కార్యకర్తల సమావేశం హాజరుకానున్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

- మిట్టపల్లి గార్డెన్స్ లో ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశం ..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 22/ వైరా (అక్షరం న్యూస్)

వైరా... నేడు టిఆర?స్ వైరా మున్సిపాలిటీ ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశాన్ని స్థానిక మిట్టపల్లి గార్డెన్స్ లో నిర్వహించినట్లు వైరా మండల పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు మద్దెల రవి విలేకరుల సమావేశంలో గురువారం టిఆర?స్ ముఖ్య నాయకులు కట్టా కృష్ణార్జునురావు స్వగృహంలో తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఆర?స్ వైరా మున్సిపాలిటీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని గురువారం స్థానిక మిట్టపల్లి గార్డెన్స్ లో నిర్వహిస్తున్నామని వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డుల్లో ఉన్న టిఆర?స్ ముఖ్య కార్యకర్తలు సమావేశానికి హాజరుకావాలని పార్టీ దిశా నిర్దేశాన్ని పువ్వాడ అజయ్ గారు నిర్ణయిస్తారని తెలిపారు ఉదయం 10:00 కల్లా ముఖ్య కార్యకర్తలు సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం




- **వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయుబ్**

వరంగల్ జిల్లా /వర్ధన్నపేట / జనవరి 22 / అక్షరం న్యూస్ –:

వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన భూమి పూజ కార్యక్రమాన్ని వర్ధన్నపేట శాసనసభ్యులు కె.ఆర్. నాగరాజు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయుబ్?లు గురువారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చైర్మన్ రవీందర్ రావు, అధికార ప్రతినిధి శేఖర్ రావు, వర్ధన్నపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎద్దు సత్యం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సురేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఆర్థిక స్థోమత లేని నిరుపేదలకు ఒక్క రూపాయి కూడా ఖర్చు కాకుండా ఒక సంస్థ ద్వారా ఇల్లు నిర్మించేలా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయుబ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి నిరుపేదకు సొంత ఇల్లు కలిగి ఉండాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టిందన్నారు. గత పాలకుల మాదిరిగా మాటలకే పరిమితం కాకుండా ప్రజలందరికీ న్యాయం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు.తెలంగాణ ముఖ్యమంత్రి ప్రజల సంక్షేమాన్ని ప్రధానంగా తీసుకుని పనిచేస్తున్నారని, గూడు లేని ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు అందేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని ఆయుబ్ తెలిపారు.



# జెండా పట్టని వారికి పదవులా? ఎమ్మెల్యే వినోద్ సమాధానం చెప్పాలి

- **మార్కెట్ కమిటీ చైర్మన్ నియామకంపై సీనియర్ నేత దుర్గం గోపాల్ నిప్పులు**
- **రూ. 25 లక్షలకు పదవిని కొనుగోలు చేశారు: బెల్లంపల్లి ప్రెస్ క్లబ్?లో ఆరోపణ**



మంచిర్యాల జిల్లా /?బెల్లంపల్లి /జనవరి 22 /అక్షరం న్యూస్ –

బెల్లంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో అసమ్మతి జ్వాలలు ఎగిసిపడ్డాయి. ఏనాడు పార్టీ జెండా పట్టని రత్నం లక్ష్మికి బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కట్టబెట్టడం అప్రజాస్వామికమని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దుర్గం గోపాల్ ధ్వజమెత్తారు. గురువారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్?లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే గడ్డం వినోద్ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

### నిజమైన కార్యకర్తలకు అన్యాయం:

పార్టీ కోసం లాఠీ దెబ్బలు తిని, కేసులు ఎదుర్కొన్న సీనియర్ నాయకులను విస్మరించి, కాసిపేట మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్ తల్లి రత్నం లక్ష్మికి పదవి ఇవ్వడం వెనుక భారీ అవినీతి జరిగిందని ఆరోపించారు. కొంతమంది కుహనా నాయకుల మాటలు నమ్మి, సుమారు రూ. 25 లక్షలకు ఈ పదవిని అమ్ముకున్నారని ఆయన ఎద్దేవా చేశారు. "ఒకే ఇంట్లో రెండు పదవులు ఎలా ఇస్తారు? జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవి కూడా ప్రదీప్ తండ్రికి ఇస్తే సరిపోతుంది కదా!" అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

### పదవిని వెంటనే తొలగించాలి:

మార్కెట్ కమిటీ పదవిని ఆశించిన చిలుముల శంకర్, ముడిమడుగుల మహేందర్, దుర్గం లక్ష్మి, జుమ్మిడి బానయ్య వంటి సీనియర్ నేతలు ఎమ్మెల్యేకు కనబడలేదా అని ప్రశ్నించారు. అప్రజాస్వామికంగా జరిగిన ఈ నియామకాన్ని వెంటనే రద్దు చేసి, పార్టీ కోసం కష్టపడ్డ వారికే పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని, బెల్లంపల్లిలో కాంగ్రెస్ 30 ఏళ్లు వెనక్కి పోతుందని హెచ్చరించారు.

### అవినీతి అక్రమాలపై పిర్యాదు:

కాసిపేట మండలంలో డీఎంఎఫ్?టీ నిధుల్లో రత్నం ప్రదీప్ భారీగా పర్సంటేజీలు తీసుకుంటున్నాడని, ఎన్నికల ఖర్చు కోసం ఇచ్చిన నిధులను కూడా సొంతానికి వాడుకున్నాడని దుర్గం గోపాల్ ఆరోపించారు. ఈ వ్యవహారంపై జిల్లా అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి స్పందించడం లేదని, త్వరలోనే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి మరియు పార్టీ రాష్ట్ర ఇన్చార్జిలకు వ్యక్తిగతంగా ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

# తలైపల్లి గనిలో బొగ్గు విక్రయానికి ఎన్టీపీసీ ఈ-వేలం

జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

(ఎన్టీపీసీ) ఛత్తీస్?గఢ్ రాష్ట్రం రాయ్?గఢ్ జిల్లాలోని టాలైపల్లి బొగ్గు గనిలో నిల్వ ఉన్న బొగ్గును విక్రయించేందుకు ఆన్?లైన్ వేలం నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఈ వేలాన్ని ప్రభుత్వ రంగ సంస్థ ఎమ్ఎస్టీసీ నిర్వహించనుంది. మొత్తం లక్షా నలభై నాలుగు వేల మెట్రిక్ టన్నుల బొగ్గును ప్రస్తుత స్థితిలోనే, ఎలాంటి అభ్యంతరాలకు అవకాశం లేకుండా విక్రయించనున్నారు.అధికారిక వేలం వివరాల ప్రకారం, ఈ ఆన్?లైన్ వేలం ఫిబ్రవరి 4, 2026న జరగనుంది. ఉదయం 11 గంటలకు బిడ్డింగ్ ప్రారంభమై మధ్యాహ్నం 3 గంటలకు ముగియనుంది. బొగ్గు నిల్వలను పరిశీలించేందుకు జనవరి 21 నుంచి ఫిబ్రవరి 3, 2026 వరకు అవకాశం కల్పించారు. ఇందుకోసం రాయ్?గఢ్ జిల్లాలోని టాలైపల్లి బొగ్గు నిల్వ కేంద్రాన్ని సందర్శించవచ్చు.



### బొగ్గు నాణ్యత -- ధర వివరాలు

వేలంలో ఉంచిన బొగ్గు జీ--12 రకంకు చెందినది. దీని ఉష్ణ విలువ (గ్రాస్ కాలొరిఫిక్ విలువ) కిలోకు 3,700 నుంచి 4,000 కిలోక్యాలరీలు మధ్య ఉంటుంది. బొగ్గు పరిమాణం 100 మిల్లీమీటర్లలోపుగా ఉంటుంది.

ప్రారంభ ధరను టన్నుకు రూ.1,625గా నిర్ణయించగా, ప్రతి దశలో ధర పెరుగుదల రూ.20గా నిర్ణయించారు.

కనీసం 500 టన్నుల బొగ్గుకు బిడ్ వేయాల్సి ఉండగా, ఆ తరువాత 50 టన్నుల చొప్పున బిడ్లు అనుమతిస్తారు. వేలంలో పాల్గొనాలంటే ముందుగా టన్నుకు రూ.500 చొప్పున భద్రతా డిపాజిట్ (ఎర్నెస్ట్ మనీ) చెల్లించాల్సి ఉంటుంది.

### చెల్లింపులు -- సరఫరా నిబంధనలు

వేలంలో విజయం సాధించిన వారు లాట్ ఆమోదం పొందిన వెంటనే భద్రతా డిపాజిట్?తో పాటు మొత్తం మొత్తాన్ని తక్షణమే చెల్లించాల్సి ఉంటుంది. (వేలం కాటలాగ్?లో వేరుగా పేర్కొన్నట్లయితే తప్ప). సరఫరా ఆదేశాలు జారీ అయిన వెంటనే బొగ్గును తీసుకెళ్లాల్సి ఉంటుంది.

ఈ బొగ్గు విక్రయంపై 18 శాతం వస్తు సేవల పన్ను, 1 శాతం మూలంలో వసూలు చేసే పన్ను (టీసీఎస్), 2 శాతం మూలంలో కట్టే పన్ను (టిడీఎస్) వర్తిస్తాయని ఎన్?టీపీసీ అధికారులు తెలిపారు.

### వేలం నిర్వహణ వివరాలు

బొగ్గు విక్రేతగా ఎన్?టీపీసీ లిమిటెడ్ వ్యవహరిస్తుండగా, వేలం నిర్వహణ బాధ్యతలను ఎమ్?ఎస్?టీసీ లిమిటెడ్ చేపడుతోంది. అవసరమైన చెల్లింపులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా -- డోరండా శాఖ, రాంచిలోని ఎన్?టీపీసీ ఖాతాకు జమ చేయాల్సి ఉంటుంది.

ఈ వేలానికి సంబంధించి టాలైపల్లి బొగ్గు గని, రాంచి లోని బొగ్గు గనుల ప్రధాన కార్యాలయానికి చెందిన సీనియర్ అధికారులు పర్యవేక్షణ చేస్తుండగా, బిడ్డర్లకు సహాయంగా ఎమ్?ఎస్?టీసీ అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు.



## రామగుండం జిల్లా పరిషత్ హై స్కూల్ భవన నిర్మాణ పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం జడ్పీహెచ?స్ హై స్కూల్?లో రూ.4 కోట్ల వ్యయంతో చేపడుతున్న నూతన భవనం నిర్మాణం, స్కూల్ కిచెన్--డైనింగ్ హాల్, అదేవిధంగా అడిటోరియం మరియు ప్లే గ్రౌండ్?లో రన్నింగ్ ట్రాక్ పనులను రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పరిశీలించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే పనుల నాణ్యతపై అధికారులకు సూచనలు చేశారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. పాఠశాల మౌలిక సదుపాయాల అభివృద్ధితో విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు.పనులు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 27వ డివిజన్ మాజీ కార్పొరేటర్ అమ్రిన్ ఫాతిమా సలీం బేగ్ గారు, పాఠశాల సిబ్బంది, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## భూ రికార్డుల నమోదులో పొరపాట్లకు తావుండొద్దు: జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా /తాండూరు /జనవరి 22 /అక్షరం న్యూస్ –

భూములకు సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే రిజిస్ట్రేషన్ చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. గురువారం తాండూర్ మండలం రాంపూర్ గ్రామంలో భూముల రీ-సర్వేపై ద్వారకాపూర్ గ్రామపంచాయతీలో నిర్వహించిన 'భూభారతి' అవగాహన సదస్సులో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్?తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిజాం కాలం నాటి భూములను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకున్నాక సీలింగ్, ఇనాం, లావుని పట్టా వంటి రకాలుగా విభజించారని, ఈ మార్పుల వల్ల తలెత్తిన న్యాయపరమైన చిక్కులను తొలగించి క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'భూభారతి' ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. జాతీయ రహదారుల విస్తరణలో భూములు కోల్పోయిన అసలు పట్టాదారులు, అనుభవదారుల మధ్య ఉన్న వివాదాలను పరిష్కరించి పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని, రికార్డుల నమోదు సమయంలో పొరపాట్లు జరిగితే సవరించడం కష్టమని, అందుకే హద్దుల నిర్ధారణ మరియు వివరాల నమోదులో అధికారులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. వారసత్వ భూముల మార్పిడికి సరైన పత్రాలు సమర్పించాలని, భూముల నమోదులో పొరపాట్లు తలెత్తితే అప్పీలు చేసుకునే అవకాశం కూడా చట్టంలో ఉందని తెలిపారు.అనంతరం రేపల్లెవాడ గ్రామంలోని మహేశ్వరి కాటన్ మిల్లును సందర్శించి పత్తి కొనుగోలు ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్, ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన పత్తిని కొనుగోలు చేయాలని మరియు రైతులకు సకాలంలో నగదు చెల్లించేలా చూడాలని నిర్వాహకులను ఆదేశించారు. అలాగే తంగళ్ళపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఎస్టీ సంక్షేమ వసతి గృహ భవనాన్ని, తాండూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో వంటశాల మరియు మరమ్మత్తు పనులను తనిఖీ చేసి, నాణ్యతతో కూడిన పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జ్యోత్స్న, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ శ్రీనివాస్, ఎంపీడీఓ శ్రీనివాస్ మరియు ఇతర రెవెన్యూ, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## పాల్వంచ ఆల్ఫా హోటల్ ప్రారంభోత్సవం లో పాల్గొన్న రాష్ట్ర మైనారిటీ నాయకులు డా. నయీమ్ ఖురేషి.



భద్రాద్రి కొత్తగూడెం / పాల్వంచ / జనవరి 22 / అక్షరం న్యూస్ – : పాల్వంచ బస్టాండ్ కాంప్లెక్స్ లో కొత్తగా ప్రారంభించిన ఆల్ఫా హోటల్ ను రాష్ట్ర మైనార్టీ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి గురువారం సందర్శించి హోటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు జిల్లా మైనార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమూద్ ఖాన్ హోటల్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నూకల రంగారావు, జర్నలిస్టు వహాబ్, జల్లిపల్లి కాశీ విశ్వనాథం, ఫరీద్ ఇబ్రహీం హోటల్ యాజమాన్యం ఎండీ రహీం, ఫారజానా తస్లీమ్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐలో చేరిన యువత

- కేండువాలు కప్పి ఆహ్వానించిన కూనంనేని.
- యువతరంతోనే దేశాభివృద్ధి.



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జనవరి 22 / అక్షరం న్యూస్ – : యువ తరం పైనే దేశాభివృద్ధి ఆధారపడి ఉందని, సిపిఐలో చేరేందుకు యువత ముందుకు రావడం అభినంద నీయమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల? కూనంనేని సాంబశివ రావు అన్నారు. కొత్తగూడెం కార్పోరేషన్ పరిధిలోని 8వ డివిజన్(పాల్వంచ) కు చెందిన పలువురు యువకులు కూనంనేని, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా సమక్ష్యంలో గురువారం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కూనంనేని వారికి జిల్లా సిపిఐ కార్యాలయం శేషగిరి భవన్లో పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశప్రగతి యువతపై ఆధారపడి ఉందని, యువకులు కమ్యూనిస్టు భావాజాలాన్ని ఒంటపట్టించుకుని ప్రజా సమస్యల వరిష్కారానికి పోరాటాలు చేసేందుకు కృషి చేయాలన్నారు. కమ్యూనిస్టు పార్టీలో చేరిన యువత వారివారి ప్రాంతాల్లో ఉన్న సమస్యలపై అధ్యయనం చేసి వాటి పరిష్కారానికి పాటుపడాలని, ప్రతీ సమస్యను ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గం చూపిన నాడు ఓ కమ్యూనిస్టుగా పొందె సంతృప్తి వేరుగా ఉంటుందని తెలిపారు. రానున్న కార్పోరేషన్ ఎన్నికల్లో పార్టీ తీసుకునే నిర్ణయాను సారంగా వని చేయాలని, అభ్యర్థుల గెలుపై లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. కే రవీంద్రబాబు, జి ప్రశాంత్, పి మధు, సిహెచ్ సాయికిరణ్, కే హుస్సేన్, కే శివప్రసాద్, కే నాగేంద్రబాబు, కేసతీష్, కే మోహన్, ఎంజవన్నల ఆధ్వర్యంలో సుమారు 50 మంది యువకులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు నేరెళ్ల రమేష్ తదితరులున్నారు.

## మైనారిటీ గురుకులాల్లో ప్రవేశాలకు దర ఖాస్తుల ఆహ్వానం

**పోస్టర్ ఆవిష్కరించిన మండల విద్యాధి కారి: మొహమ్మద్ షౌకత్ అలీ**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 22/అక్షరంన్యూస్: తెలంగాణ మైనారిటీ గురు కుల పాఠశాల/కళాశాలలో 2026–27విద్య సంవత్సరానికి గాను ప్రవేశాలను ప్రారంభి స్తూ లింగంపేట మండల విద్యాధికారి మ హమ్మద్ షౌకత్ అలీ శుక్రవారం పోస్టర్ ను ఆవిష్కరించారుగురువారంలింగంపేట మండల కేంద్రంలోని బాలుర పాఠశాల/క ళాశాల లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మైనారిటీ వర్గానికి చెందిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని సూచించారు పా ఠశాల ప్రిన్సిపాల్ వెంకటరమణ కళాశాల ప్రిన్సిపాల్ మధుసూదన్ రావులు మాట్లా డుతూ పాఠశాల ప్రారంభమైన 2017 సం వత్సరం నుండి ఉత్తమ నిర్వహణతోపాటు అద్భుతమైన ఫలితాలను సాధిస్తుందని తె లిపారు సహ పాఠ్య కార్యక్రమాలలోను క్రీ డలలోను పాఠశాల స్థాయి దాటి మండల జిల్లా రాష్ట్ర స్థాయిలోనూ తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు సత్తా చాటినట్లు తెలి పారుతెలంగాణ మైనారిటీగురుకుల విద్యా లయాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబ డుతున్న పాఠశాల/కళాశాలలో ఉత్తమ నా ణ్యమైన విద్యతోపాటు విద్యార్థులకు సకల సౌకర్యాలనుకల్పిస్తున్నామనితెలిపారు మై నార్టీ విద్యార్థులకు30 సీట్లు ఇతరులకు 10 సీట్ల చొప్పున అడ్మిషన్లుప్రారంభమైనట్లు తె లిపారు 6వ7వ8వ తరగతులలో మిగిలిన ఖాళీలకు కేవలం మైనారిటీ విద్యార్థులకు మాత్రమే అవకాశం కల్పిస్తున్నట్లు వారు తె లిపారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సి పల్ మధుసూదన్ రావు సీనియర్ స్కూల్ అసిస్టెంట్ అబ్దుల్ వహీద్ సిద్ధికి సిద్ధికీ ఫ రూక్ వహీద్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనా రిటీ జనరల్ సెక్రెటరీ రఫిక్ కాంగ్రెస్ పార్టీ నా యకులు కాశీఫ్ ఖయ్యూంఅర్షద్ మౌల్వి న జీరుద్దీన్ పాఠశాల సమన్వయకర్త రాంగో పాల్ పాఠశాల/కళాశాల ఉపాధ్యాయ అ ధ్యాపక బృందాలతో పాటు బోధనేతర సి బ్బందివిద్యార్థులుతదితరులుపాల్గొన్నారు

# వీబీ-జీరామ్ జీ చట్టం రద్దయ్యే వరకు పోరాటం చేస్తాం




- డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న.
- ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్ర చేస్తున్న మోడీ.
- కేంద్రం తీసుకొచ్చిన చట్టాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలి.

భద్రాద్రి కొత్తగూడెం / చుంచుపల్లి / జనవరి 22 / అక్షరం న్యూస్ – :

వీబీ–జీరామ్ జీ చట్టం రద్దయ్యే వరకు పోరాటం చేస్తామని డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న మండిపడ్డారు. చుంచుపల్లి మండలంలోని చుంచుపల్లి తండా సర్పంచ్ వీరు ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్ష కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి తోటా దేవి ప్రసన్న యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చీకటి కార్తీక్ ఐ ఎన్ టి సి నాయకులు రజాక్ సహా పలువురు నేతలతో కలసి పాల్గొన్న ఆమె మాట్లాడుతు పేదలకు ఉపాధి కల్పించాలనే మంచి ఉద్దేశ్యంతో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో యూపిఏ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చి పని కల్పిస్తే దానిని నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలోని మోడీ సర్కార్ కుట్ర చేస్తోందని ఆమె తీవ్రంగా విమర్శించారు. స్కీమ్ ను మార్చడమంటే పేదల పొట్టకొట్టడమేనని విమర్శించారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరునే కాకుండా దాని ఆత్మ, అమలు విధానాన్ని మార్చేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నదన్నారు. గ్రామీణ పేదలకు ఉపాధి భరోసా కల్పించాలనే మహాత్మా గాంధీ ఆలోచనలకు విరుద్ధంగా కేంద్రం చట్టం తేవడం దుర్మార్గమన్నారు. ఈ చట్టం తేవడం మూలంగా పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తున్నదన్నారు. పేదలను శిక్షించేలా కేంద్రం విధానం ఉన్నదని అన్నారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును 'వికసిత్ భారత్ – గ్యారంటీ ఫర్ రోజ్గర్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్)' (వీబీ–జీరామ్ జీ)గా మార్చే బిల్లును తప్పుబట్టిన ఆమె గ్రామీణ పేదలకు జీవనోపాధి భద్రత కల్పించడం వలసలను తగ్గించడం గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధిని సాధించడంలాంటి గొప్ప లక్ష్యాలతో నాటి యూపీఏ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ చారిత్రక పథకాన్ని నిర్వీర్యం చేయాలనే దురుద్దేశంతోనే కేంద్రం ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నదని మండిపడ్డారు. గతంలో వందశాతం నిధులు వెచ్చిస్తూ పథకాన్ని అమలు చేసిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు తన వాటాను 60 శాతానికి తగ్గించి మిగిలిన 40శాతం భారాన్ని రాష్ట్రాలపై మోపడం అన్యాయమన్నారు. ఇది రాష్ట్రాల ఆర్థిక స్థితిపై తీవ్రప్రభావం చూపే నిర్ణయమని కేంద్రం తన బాధ్యతల నుంచి తప్పించుకునే ప్రయత్నమేనని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాన్ని వెంటనే రద్దు చేసి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పూర్తి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పనిదినాలను పెంచామని చెబుతూ కూలీల సంఖ్య పెద్ద ఎత్తున కుదించడం సరికాదని గతంలో ఉన్న బిల్లులో 90శాతం కేంద్రం ఇచ్చే నిధుల్ని 60 శాతానికి కుదించి మిగిలిన 40 శాతం నిధులను రాష్ట్రాలే భరించాలని పేర్కొనటం దారుణమని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ అతి జోక్యంతో ఇప్పటికే నిధుల లేమితో అల్లాడుతున్న చాలా రాష్ట్ర ప్రభుత్వాలు ఈ చట్టాన్ని అమలు చేయకుండా ఎత్తేసే ప్రమాదముందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ సభలు పెట్టి తీర్మానాలు చేసి కొత్త చట్టం రద్దు కోసం కేంద్రానికి పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కేస్ లీ శ్రీకాంత్ వెంకట్ కనకరాజు కిషన్ యూత్ కాంగ్రెస్ నాయకులు శివ నాగరాజు చుంచుపల్లి తండా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

# భారత గడ్డపై సిపిఐది తిరుగులేని ప్రస్థానం

- త్యాగాలు, పోరాటాలతో మమేకమైన ఏకైక పార్టీ.
- మరో వందేళ్లు కూడా ప్రజలతో మమేకం.
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు.
- గౌతంపూర్ లో శత వసంత పైలాన్ ఆవిష్కరించిన కూనంనేని.



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జనవరి 22 / అక్షరం న్యూస్ – : భారతగడ్డపై సిపిఐది తిరుగులేని ప్రస్థానం అని, 1925లో దేశ స్వతంత్రాకంటే ముందే ఆవిర్భవించిన సిపిఐ అనేక త్యాగాలు, పోరాటాలతో మమేకమై ఉందని సిపిఐ రాష్ట్రకార్యదర్శి, ఎంఎల? కూనంనేని సాంబశివరావు అన్నారు. చుంచుపల్లి మండల పరిధిలో గల గౌతమ్పూర్లో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతవసంత పైలాన్ను ఆయన గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ పేదలు, కార్మికులు, రైతులు, రైతుకూలీలు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే నాటి నుండి నేటి వరకు ఎర్ర జెండా పనిచోస్తేందని చెప్పారు. రానున్న వందేళు కూడా ప్రజలతో మమేకమై సిపిఐ ముందుకు సాగుతుందన్నారు. ఈనెల 18న ఖమ్మం కేంద్రంగా నిర్వహించిన సిపిఐ శతవసంత ఉత్సవాల ముగింపు సభకు దేశ విదేశాల నుండి కమ్యూనిస్టు పార్టీల ప్రతినిధులుహాజరయ్యారని, కనీ వినీ ఎరుగని రీతిలో సభ జరిగిందని, లక్షలాది మంది హాజరైన ఈ సభ దేశ చరిత్రలోనే సువర్ణాధ్యాయంగా మిగిలిపోతుందన్నారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా మాట్లాడుతూ దేశంలో కమ్యూనిస్టుల పని అయిపోయిందని అనేక మంది అవాకులు చెవాకులు పేలుతున్నారని, కమ్యూనిస్టుల సత్తా ఏంటో మొన్నటి సభతో దేశంలో సూడో మేధావులుగా చెప్పుకునే వారికి అర్ధమయ్యే ఉంటుందన్నారు. ప్రతీ కమ్యూనిస్టు కార్యకర్త ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడాలని, ప్రజలతో మమేకమై ముందుకు సాగిన నాడు ఆ పార్టీని ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారని, ఆ దిశగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. త్వరలో జరగనున్న మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. వట్టికొండ మల్లిఖార్జునరావు అధ్యక్షతన! జరిగిన కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు మిర్యాల రంగయ్య, చలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళీ, జీ వీరస్వామి, కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్, భూక్య ధస్రు, ఎస్కే ఫయూం, జిల్లా సమితి సభ్యులు కొమారి హన్మంతరావు, జక్కుల రాములు, మునిగడప వెంకటేశ్వర్లు, నేరెళ్ల రమేష్, నాయకులు తోట రాజు, బొర్రా కేశవరావు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గుజ్జుల



ఓదెల/ పెద్దపల్లి జనవరి 22(అక్షరం న్యూస్)

ఓదెల మండలం పోత్కపల్లి గ్రామానికి చెందినపోత్కపల్లి మాజీ సర్పంచ్ మాజీ సొసైటీ చైర్మెన్ బీజేపీ సీనియర్ నాయకులు కీ,శే,పుల్లూరి గోవింద్ సతీమణి పుల్లూరి సుశీల మరణించగా విషయం మిత్రుల ద్వారా తెలుసుకొని గురువారం పోత్కపల్లి గ్రామం మృతిచెందిన సుశీలమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియపరిచారు ఈ సందర్భంగా సుశీలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు కార్యక్రమంలో బీజేపీ పెద్దపల్లి జిల్లా ఉప అధ్యక్షుడు శనిగరపు రమేష్ జీలకుంట తాజా మాజీ సర్పంచ్ పత్తి సమ్మిరెడ్డి బీజేపీ సీనియర్ నాయకులు రెడ్డి శంకర్ మ్యాడగోని రమేష్ సిరిసెటి వీరస్వామి సత్యనారాయణ పుల్లూరి శ్రీనివాస్..పుల్లూరి రాజు కుమార్ పుల్లూరి శ్రీనివాస్.పులి కొమరయ్య బిక్షపతి వేణు శ్రీనివాస్..వెంకటేష్..అనిల్ తదితరులు పాల్గొనారులి

## భద్రాచలం సబ్ రిజిస్టర్ ఖరీదు ను అరెస్టు చేసిన ఏసీబీ అధికారులు

భద్రాచలం జనవరి 22( అక్షరం న్యూస్)



భద్రాచలం సబ్ రిజిస్ట్రార్ ఖరీదును ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా ఏసీబీ,డీఎస్పీ రమేష్ పాత్రికేయులతో మాట్లాడుతూ,భద్రాచలం సబ్ రిజిస్ట్రార్ గా కొనసాగుతున్న ఖదీర్,గతంలో బూర్గంపాడు మండలంలో సబ్ రిజిస్ట్రార్ గా ఉన్నప్పుడు 2025 జూన్ నెలలో ఆకస్మికంగా ఏసీబీ దాడులు నిర్వహించడం జరిగిందని తెలిపారు.అప్పుడు నిర్వహించిన తనిఖీల్లో ఎస?ర్డీ బ్యాంకు ఖాతాకు పలు అకౌంట్స్ నుంచి నగదు బదిలీ అయిందని వాటిలో కార్యాలయం సిబ్బంది అకౌంట్లు కూడా ఉన్నాయని,నగదు బదిలీ జరిగినవి లంచంగా స్వీకరించినట్లు తెలియడంతో గురువారం పూర్తి స్థాయి విచారణ చేపట్టడం జరిగిందని అన్నారు.తమ విచారణలో నిజాలు బయటపడటంతో ఎస్ ఆర్ ఓ ఖధీర్ ని అరెస్ట్ చేసి మేజిస్ట్రేట్ ముందు హాజరు పర్చనున్నట్లు పేర్కొన్నారు.

## పి.సి.పి.ఎన్.డి.టి. జిల్లా అడ్వైజరి కమీటి మీటింగ్

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 22 (అక్షరం న్యూస్)

జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. డి.రామారావు అధ్యక్షతన పీ.సీ.పీ.ఎన్?.డీ.టీ. ( గర్భస్థ పూర్వ మరియు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ ) చట్టం--1994, నిబంధనలు--2006 కు సంబంధించిన జిల్లా సలహా కమిటీ సమావేశం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో నిర్వహించగా అడిషనల్ డి.ఎం.హెచ్.ఓ, డా . చందు నాయక్, డా. కె. మాధవి డి.జి.ఓ, ఐ.ఎం.ఎ. ప్రెసిడెంట్ డా. ఎస్. రెహానా బేగం, హెచ్.ఓ.డి. డా.. బి. బాబు రత్నాకర్, డి.పి.ఆర్.ఓ. ఎం.ఎ. గౌస్, డా. ఆర్. సురేఖ, డి. హెచ్.డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ.లు డా. వేణుమాధవ రావు, డా. ప్రదీప్ బాబు ,ఈ.హెచ్.ఈ.డబ్ల్యూ సమ్రీన్, డెమో వి. సుబ్రహ్మణ్యం, స్టాటస్టికల్ ఆఫీసర్ నవీన్ కుమార్ తదితరులు సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.20-01-2026 నాటికి జిల్లాలో పి.సి.పి.ఎన్.డి.టి. చట్టం కింద స్కానింగ్ సెంటర్ల కొత్త నమోదు, రినివల్ , ఉద్యోగుల పేర్ల మార్పులు, తొలగింపులకు సంబంధించిన మొత్తం 24 దరఖాస్తులు అందినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వివరాలను చదివి వినిపించారు. అందుకు సంబంధించిన జాబితాను సమావేశంలో పాల్గొన్న సభ్యులందరికీ కాపీలను అందించారు.స్కానింగ్ మెషిన్ల కంపెనీ, మాడల్, సీరియల్ నంబర్ ఆన్?లైన్?లో తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని స్కానింగ్ కేంద్రాలను ప్రతి మూడు నెలలకు ఒకసారి తప్పనిసరిగా తనిఖీ చేయాలని, స్కాన్ యంత్రాల స్థలాన్ని మార్పు చేయరాదని స్పష్టంగా తెలిపారు. మొబైల్ స్కానింగ్ మెషిన్లను వాడడం నిషేధమని , ఎక్కడైనా తనీఖీలు చేసినప్పుడు సీరియస్ గా మొబైల్ స్కానింగ్ మెషిన్లను తరలిస్తున్నది గమనించి వాటిని చట్టం ప్రకారం పోలీస్ కేసు నమోదు చేసి సీజ్ చేయాలనీ, జిల్లాలోని స్కానింగ్ కేంద్రాలలో 'ఇచట లింగ నిర్ధారణ పయిక్షలు చేయబడవు. చేసినచో చట్టరీత్యా శిక్షార్హులు ' అని నోటీసు బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, లేకపోతే అది నిబంధనల ఉల్లంఘనగా పరిగణించబడుతుందని హెచ్చరించారు. రేడియాలజీ విభాగానికి సంబంధించిన సభ్యులను ఆయా సంఘాల ద్వారా మాత్రమే చేర్చాలని సమావేశంలో సూచించారు.పీ.సీ.పీ.ఎన్?.డీ.టీ. చట్టాన్ని కఠినంగా అమలు చేయడం ద్వారా బాలికల హక్కులను కాపాడడం, లింగ నిష్పత్తి మెరుగుపరచడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి స్పష్టం చేశారు.



## రోడ్డు భద్రతా పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి..

- వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్
- సిఐ సురేష్



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 22 (అక్షరం న్యూస్)

మధిర డిపో నందు ఘనంగా జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలు గురువారం మధిర డిపో నందు ప్రమాద రహిత డ్రైవర్ ఉద్యోగులకు డి. శ్రీనివాసరావు, జి. మురళీ బాబు, కె. ఎస్ రాజు ల ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సన్మాన సభ కు సభకు వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎ. వరప్రసాద్ ,సిఐ సురేష్ వారు ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రమాద రహిత డ్రైవర్స్ కు సన్మానించారు అదేవిధంగా. రోడ్డు భద్రత మాసోత్సవాల పై ఎస్. ఎఫ్ ఎస్ స్కూల్ నందు వ్యాస రచన పోటీ నిర్వహించారు. ఈ వ్యాస రచన పోటీలోగెలుపొందిన నైన్త్ క్లాస్ విద్యార్థులకు మొదటి బహుమతి ఎస్కే. బషీరుద్దీన్ , రెండవ బహుమతి నాగపూర్ణిక మూడవ బహుమతి వెంకట్ లాస్య బహుమతులు పొందారు.ఈ కార్యక్రమం లో మధిర డిపో మేనేజర్ ఎస్ . రామయ్య, మధిర డిపో సిబ్బంది పాల్గొన్నారు

## రోడ్డు భద్రత నియమ నిబంధనలను పాటించాలి. ఎస్సై దీకొండ రమేష్



ఓదెల /పెద్దపల్లి జనవరి 22(అక్షరం న్యూస్ )

ఓదెల మండల కేంద్రంలో వారసంత నందు అరైవ్ ఆలైవ్ ఎవరీ ట్రిప్పు ఎవరీ టైం రోడ్డు భద్రతా అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించాలి,రాంగ్ రూట్ లో డ్రైవింగ్ చేయరాదని,ర్యాష్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్ గా వాహనం నడపడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగి మరణాలు సంభవిస్తాయని,ట్రాఫిక్ కి సంబంధించిన నియమ నిబంధనలు పాటించాలని, రోడ్డుకు అడ్డంగా అటు ఇటు కాకుండా పార్కింగ్ ఏరియాలో మాత్రమే వాహనాలు పార్క్ చేయాలని,ఎప్పుడైనా రోడ్డు ప్రమాదం జరుగుతే డయల్ 112 కాల్ చేసి రోడ్డు ప్రమాదం సంబంధించిన సమాచారం ఇవ్వాలి,సిగ్నల్ జంప్ చేయడం వలన రోడ్డు ప్రమాదాలు జరుగుతాయి, రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే బాధితులను సమీపంలోని ఆసుపత్రులకు వీలందనైనంత త్వరగా తరలించాలి అని సూచించారు దుకాణం దారులతో గ్రామస్తులతో రోడ్డు భద్రతకు సంబంధించిన నియమ నిబంధనలు గూర్చి ప్రతిజ్ఞ చేయించినారు అలాగే రోడ్డు భద్రత కు సంబంధించిన పోస్టర్లను ను గ్రామస్తులకు అందించారు ఈ కార్యక్రమంలో కూరగాయల, పండ్ల దుకాణదారులు, విక్రేతలు, ఆటో డ్రైవర్స్, ట్రాక్టర్ డ్రైవర్స్, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లాలో ఘనంగా 16వ జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలు: కలెక్టర్ కుమార్ దీపక్

- “నా భారత్ - నా ఓటు” నినాదంతో విస్తృత ప్రచారం



మంచిర్యాల జిల్లా /మంచిర్యాల /జనవరి 22 /అక్షరం న్యూస్ -

ఈ నెల 25వ తేదీన నిర్వహించనున్న 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని జిల్లాలో అన్ని శాఖల సమన్వయంతో, ప్రజా భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, ఈ ఏడాది “నా భారత్ – నా ఓటు” అనే నినాదంతో అర్హత గల ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేలా చైతన్య కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్?జెండర్లు ఓటు వేసేలా ప్రోత్సహిస్తూ వారిని స్ఫూర్తిదాయకంగా నిలపాలని, బ్యాంకులు, పోస్టాఫీసులు, కార్పొరేట్ సంస్థల సహకారంతో వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి ఓటు విలువను వివరించడం జరుగుతుందన్నారు. కొత్తగా నమోదైన ఓటర్లకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయడంతో పాటు ఈవీఎం, వీవీప్యాట్, హెల్ప్ లైన్ యాప్?లపై అవగాహన వీడియోలు ప్రదర్శించనున్నట్లు పేర్కొన్నారు.ఈ క్రమంలోనే, ఈ నెల 23వ తేదీ ఉదయం 11 గంటలకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ విద్యా సంస్థలలో తప్పనిసరిగా ఓటరు ప్రతిజ్ఞ చేయాలని, సదరు ఫోటోలు, వీడియోలను సోషల్ మీడియాలో అప్?లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఈ నెల 25వ తేదీ ఉదయం 11 గంటలకు సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో నిర్వహించే ఓటరు దినోత్సవ వేడుకలకు అధికారులు, యువత, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఓటరు ప్రతిజ్ఞ వాట్సాప్ గ్రూపుల ద్వారా అందరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని, హోర్డింగ్?లు మరియు ప్రసార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

### పలు అభివృద్ధి పనులను పరిశీలించిన

# వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 22 వైరా(అక్షరం న్యూస్)

వైరాలో విద్యకు పెద్దపీట వేయాలని యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్

నిర్మాణ స్థలాన్ని సందర్శించిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మ్యాప్ ను అధికారులతో చర్చించి అధునాతన టెక్నాలజీతో నిర్మించాలని ఇది వైరాగ్య తలమానికంగా ఉండాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు...అనంతరం వైరా పట్టణంలో మధునాతన టెక్నాలజీతో 100 పడకల ఆస్పత్రిని నిర్మించడం జరుగుతుంది ఆ నిర్మాణ పనులు వేగవంతంగా జరగాలని ఈరోజు ఆ నిర్మాణాన్ని శాసనసభ్యులు అధికారులతో కలిసి సందర్శించారు. సంబంధిత అధికారులకు త్వరితగతన బందపడగల హాస్పటల్ని నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆదేశించారు.అదేవిధంగా వైరా అభివృద్ధికి నేను కట్టుబడి ఉంటానని వైరా మున్సిపాలిటీ నీ సుందరంగా తీర్చిదిద్ది ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఇటీవల కాలంలో మనం అనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకుని ముందుకు సాగుతున్న అదేవిధంగా రానున్న మున్సిపల్ ఎన్నికల్లో వైరా పుర ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని మీ ఆశీస్సులు ఇవ్వాలని ఇదే ఉత్సాహంతో మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని ఈ సందర్భంగా పుర ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదునూరి సీతారాములు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, రాష్ట్ర మార్క్ ఫైడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోదిల హరినాథ్, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, శీలం చంద్రశేఖర్ రెడ్డి, కట్ల సంతోష్, వీరంశెట్టి సీతారాములు, ధర్నా రాజశేఖర్, పెద్దపోలు లక్ష్మయ్య, మిట్టపల్లి శ్రీను, మిట్టపల్లి నాగి, పణితి సైదులు, కట్ల నాగరాజు, రేచర్ల నాగేశ్వరావు, రేచర్ల రామారావు, తోటకూర గోపి, తెళ్ళూరి వీరయ్య, మరియు అధికారులు, ఎడ్యుకేషన్ డిఈ, ఏఈ, మున్సిపల్ కమిషన్, పంచాయతీ రాజ్ డిఈ, ఏఈ, విద్యుత్ శాఖ డిఈ, ఏఈ తదితరులు పాల్గొన్నారు..



## పెద్దపల్లి జిల్లా ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలిగా తలారి స్వప్న--సాగర్



పెద్దపల్లి, రూరల్ జనవరి 22 అక్షరం న్యూస్,

పెద్దపెల్లి జిల్లా ఉప సర్పంచ్?ల ఫోరం అధ్యక్షురాలిగా అందుగులపల్లి గ్రామ ఉప సర్పంచ్ తలారి స్వప్న--సాగర్ ను నియమించినట్లు రాష్ట్ర ఉప సర్పంచ్?ల సంఘం అధ్యక్షులు లావుడ్య రాములు నాయక్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని ఉప సర్పంచ్?లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తలారి స్వప్న--సాగర్ ముందుండి పోరాడాలని సూచించారు. గ్రామీణ పాలనలో ఉప సర్పంచ్?ల పాత్రను మరింత బలోపేతం చేసే దిశగా ఫోరం క్రియాశీలకంగా పనిచేయాలని ఆకాంక్షించారు.తన నియామకానికి సహకరించిన జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉప సర్పంచ్?లందరికీ తలారి స్వప్న--సాగర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉప సర్పంచ్?ల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు.

## చెక్ బౌన్స్ కేసులో వ్యక్తికి ఏడాది జైలు శిక్ష



రాజన్న సిరిసిల్ల, జనవరి – 22 (అక్షరం న్యూస్):

చెక్ బౌన్స్ కేసు విషయంలో వ్యక్తికి సంవత్సరం జైలు శిక్షతో పాటు 2 వేల జరిమానా విధించినట్లు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ గురువారం తీర్పును వెల్లడించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన తాటికొండ శ్రీనివాస్,

వోల్లపు బాలయ్యలకు తమ లావాదేవి విషయంలో శ్రీనివాస్ కు బాలయ్య 1,50,000 చెల్లించాల్సింది ఉండగా దానికి బదులుగా అతను 1,50,000 చెక్కును 9-5-2017 నాడు ఇచ్చాడు. శ్రీనివాస్ చెక్కును బ్యాంకులో వేయగా అది బౌన్స్ కాగా దీనిపై శ్రీనివాస్ కేసు వేయగా దీనిపై కోర్టులో సాక్షాధారాలతో విచరణ చేపట్టగా నేడు న్యాయమూర్తి ప్రవీణ్ తుది తీర్పునువెల్లడించారు. చెక్కుపై మరొక లక్ష చేర్చుతూ మొత్తం 2 లక్షల 50 వేలు శ్రీనివాస్ కు చెల్లించాలని, 2 వేల నగదు జరిమానా తో పాటు బాలయ్యకు ఏడాది జైలు శిక్ష విధించినట్లు ప్రకటించారు.

## హెల్మెట్ జరిమానా తప్పించుకునేందుకు కాదు ప్రాణాలను కాపాడే రక్షణ కవచం

- ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్




పెద్దపల్లి ప్రతినిధి జనవరి 22 అక్షరం న్యూస్,

రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు ప్రజలు సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకునేలా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన “అరైవ్ -- అలైవ్” కార్యక్రమంలో భాగంగా పెద్దపెల్లి ట్రాఫిక్ సీఐ ఆధ్వర్యంలో వేంకటేశ్వర షాపింగ్ మాల్?లో యాజమాన్యం, సిబ్బందికి రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ, ప్రతి రోజు ఉద్యోగాలు, అవసరాల నిమిత్తం బయటకు వచ్చే ప్రజలు రోడ్డు దాటే సమయంలో తప్పనిసరిగా ఎడమ--కుడి వైపు జాగ్రత్తగా పరిశీలించి మాత్రమే రోడ్డు క్రాస్ చేయాలని సూచించారు. చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాపాయానికి దారితీయవచ్చని హెచ్చరించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పేర్కొంటూ, హెల్మెట్ అనేది కేవలం జరిమానా తప్పించుకునేందుకు కాదు, మన ప్రాణాలను కాపాడే రక్షణ కవచం అని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరి వెనుక కుటుంబం ఉంటుందని, మన సురక్షిత ప్రయాణమే వారి భవిష్యత్తుకు భరోసా అవుతుందని అన్నారు.అలాగే వాహనాలకు ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలని, ప్రమాదం సంభవించిన సమయంలో అది ఆర్థిక భద్రతను కల్పిస్తుందని తెలిపారు. ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించి “అరైవ్ -- అలైవ్” లక్ష్యాన్ని సాధించేందుకు సహకరించాలని ట్రాఫిక్ పోలీసులు పిలుపునిచ్చారు.

## సమ్మక్క--సారలమ్మ జాతర ఏర్పాట్ల పరిశీలన



పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 22 అక్షరం న్యూస్

శ్రీ సమ్మక్క--సారలమ్మ జాతరను పురస్కరించుకుని పెద్దపెల్లి జిల్లాలోని నీరుకుల్లా, హనుమంతునిపేట, మీర్జంపేట, కొలనూరు గ్రామాల్లో చేపట్టిన జాతర ఏర్పాట్లను ఉమ్మడి కరీంనగర్ జిల్లా సహాయ కమిషనర్ ఎం. సుప్రియ గారు పరిశీలించారు. ఆమెతో పాటు పరిశీలకులు పి. సత్యనారాయణ, కే. శ్రీనివాస్ గార్లు జాతర ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా వారు జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పారిశుద్ధ పనులు, త్రాగునీటి వసతి, విద్యుత్, ఇతర మౌలిక సదుపాయాలను సమర్థవంతంగా ఏర్పాటు చేయాలని సంబంధిత ఈవోలకు, కమిటీ సభ్యులకు సూచించారు. ముఖ్యంగా పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, జాతర ప్రాంగణం మరియు పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారులు సదయ్య, ఎం. శంకర్ తదితరులు పాల్గొన్నారు. జాతరను సజావుగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులు తెలిపారు.

## తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం పెద్దపెల్లి జిల్లా శాఖ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ



పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 22 అక్షరం న్యూస్ ,

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (టీజీవో) పెద్దపెల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్?ను జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష గారు ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ విధానాల అమలులో గెజిటెడ్ అధికారుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించడంలో అధికారులు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. అలాగే సంఘం చేపట్టే సంక్షేమ కార్యక్రమాలు ప్రశంసనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో టీజీవో పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు శ్రీ తూము రవీందర్, కార్యదర్శి శ్రీ లెంకల బ్రహ్మానందరెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీమతి కె. అలివేణి, ఉపాధ్యక్షులు వై. కుమార్, ఎండి. సాజిద్ అలీ, డాక్టర్ డి. రాజు, సంయుక్త కార్యదర్శులు శ్రీ గొడిశల శ్రీనివాస్, శ్రీ పల్లాటి శ్రీనివాస్, శ్రీమతి రౌతు అలేఖ్య, కార్యాలయ కార్యదర్శి శ్రీ వెంగళ రవీంద్రనాథ్, క్రీడల కార్యదర్శి శ్రీ మండల రవీందర్, కార్యవర్గ సభ్యులు కుమారి కొత్తూరి సింధూరి తదితరులు పాల్గొన్నారు.

## నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు కంచర్ల పెద్దయ్య ...

- సిపిఐ మండల కార్యదర్శి యామాల గోపాలరావు




ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 22/ వైరా (అక్షరం న్యూస్)

వైరా మండలం గొల్లెం పాడు గ్రామ సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు అమరజీవి కామ్రేడ్ కంచర్ల పెంటయ్య గారి 26వ వర్ధంతి గురువారం గొల్లెనపాడు గ్రామంలో మోదుగు ఉపేంద్ర అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో మండల సెక్రటరీ యమల గోపాలరావు మాట్లాడుతూ అనాడు గొల్లెనపాడు గ్రామంలో ఆనాటి నాయకులు కామ్రేడ్ వెంపటి సాంబయ్య, వేంపటి వెంకటయ్య తో కలిసి పని చేసిన గోల్డెన్ పాడు చిన్న పెద్ద పంచాయతీలను ఓడ జగడాలను స్టేషన్లో దాకా పోకుండా గ్రామపంచాయతీ సెంటర్ లోనే కూర్చోబెట్టి పంచాయతీలు నిర్వహించి సమన్వయ సమన్వయం పరిచే విధంగా రుచి చేసిన వ్యక్తి అని కృషి చేసిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కంచర్ల పెంటయ్య కూతురు చెరుకూరి పద్మ జెండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆళ్ల వెంకట రావు ,పెద్ద రాజాకంచర్ల ,నారాయణ ,ప్రతాపనేని రమేష్,మోదుగు ఉపేంద్ర ,కంచర్ల కృష్ణ ,కంచర్ల వెంకన్న, కంచర్ల వెంకటి ,కంచర్లలక్ష్మీ ,శాఖ సభ్యులందరూ పాల్గొన్నారు.

## టీ20 ప్రపంచకప్‌లో స్కాట్లాండ్‌కు చాన్స్ !




2026 టీ20 ప్రపంచకప్ కోసం భారత్‌కు తమ జట్టును పంపేది లేదని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు మరోసారి స్పష్టం చేసింది. డాకాలో గురువారం క్రీడా సలహాదారు ఆసిఫ్ నజ్రుల్, సీనియర్ ఆటగాళ్లు , బోర్డు సభ్యుల మధ్య జరిగిన కీలక సమావేశం తర్వాత ఈ నిర్ణయాన్ని వెల్లడించారు. భారత్‌లో భద్రతా పరమైన ఆందోళనలు ఇంకా తొలగిపోలేదని, అందుకే తమ మ్యాచ్‌లను శ్రీలంకకు మార్చాలని బంగ్లాదేశ్ పట్టుబడుతోంది. ఈ నిర్ణయం పూర్తిగా తమ ప్రభుత్వానిదేనని ఆసిఫ్ నజ్రుల్ స్పష్టం చేశారు.బంగ్లాదేశ్ అభ్యర్థనను అంతర్జాతీయ క్రికెట్ మండలి తిరస్కరించింది. భారత్‌లో ఆటగాళ్లకు ఎలాంటి ముప్పు లేదని స్వతంత్ర భద్రతా సంస్థల నివేదికలు చెబుతున్నాయని ఐసీసీ పేర్కొంది. టోర్నీ ప్రారంభానికి కొద్ది రోజుల ముందు షెడ్యూల్ మార్చడం అసాధ్యమని, బంగ్లాదేశ్ తన నిర్ణయాన్ని మార్చుకోవడానికి 24 గంటల సమయం ఇస్తున్నామని హెచ్చరించింది. ఒకవేళ బంగ్లా రాకపోతే, వారి స్థానంలో గ్రూప్-సి లో స్కాట్లాండ్ ను చేరుస్తామని ఐసీసీ బోర్డు ఇప్పటికే ఓటింగ్ ద్వారా నిర్ణయించింది.ఐసీసీ అల్టిమేటంపై బీసీబీ ప్రెసిడెంట్ అమీనుల్ ఇస్లాం ఘాటుగా స్పందించారు. ఒక అంతర్జాతీయ సంస్థ ఇలాంటి అల్టిమేటం ఇవ్వడం సరికాదు. మా దేశంలో 20 కోట్ల మంది క్రికెట్ అభిమానులు ఉన్నారు, మేము లేకపోతే ఐసీసీకే భారీ నష్టం అని ఆయన వ్యాఖ్యానించారు. అలాగే శ్రీలంకను కో-హోస్ట్ అని పిలవడాన్ని ఆయన తప్పుబట్టారు, ఇది కేవలం హైబ్రిడ్ మోడల్ మాత్రమేనని అన్నారు. ఐసీసీ సమావేశంలో జరిగిన కొన్ని చర్చలు దిగ్భ్రాంతికి గురిచేశాయని, తమ పోరాటం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. రాజకీయ ద్వేషంతో తీసుకుంటున్న ఈ నిర్ణయాలు బంగ్లాదేశ్ క్రికెట్ భవిష్యత్తును ప్రమాదంలో పడేసే అవకాశం ఉంది. ఒకవేళ ఈ ప్రపంచకప్ నుంచి బంగ్లాదేశ్ వైదొలిగితే, భవిష్యత్తులో ఐసీసీ నుంచి వచ్చే నిధులు, ఇతర దేశాలతో ద్వైపాక్షిక సిరీస్‌లపై తీవ్ర ప్రభావం పడుతుంది. ముఖ్యంగా భారత్ వంటి బలమైన క్రికెట్ బోర్డుతో సం బంధాలు దెబ్బతినడం వల్ల బంగ్లాదేశ్ ఆర్థికంగా కూడా కుప్పకూలే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఐసీసీ తన డెడ్‌లైన్ తర్వాత ఏ రకమైన కఠిన చర్యలు తీసుకుంటుందో అన్నది ఇప్పుడు క్రీడా లోకంలో హాట్ టాపిక్‌గా మారింది.

# సింగరేణిలో రూ.6 వేల కోట్ల బొగ్గు బ్లాక్ కుంభకోణం

- సీబీఐ విచారణకు ఆదేశించాలి
- సేవ్ సింగరేణి--బచావో సింగరేణి ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం
- మాజీ మంత్రి, టీజీబీకేఎస్ గౌరవ అధ్యక్షుడు కొప్పుల ఈశ్వర్




పెద్దపల్లి ప్రతినిధి జనవరి 22 అక్షరం న్యూస్,

సింగరేణి సంస్థలో జరుగుతున్న బొగ్గు బ్లాక్?ల కుంభకోణంపై రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చ జరుగుతోందని మాజీ మంత్రి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీజీబీకేఎస్) గౌరవ అధ్యక్షుడు కొప్పుల ఈశ్వర్ తెలిపారు. తెలంగాణ భవన్?లో నిర్వహించిన ప్రెస్?మీట్?లో ఆయన మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక సింగరేణి కుంభకోణాలకు కేరాఫ్ అడ్రస్?గా మారిందని తీవ్ర ఆరోపణలు చేశారు.

హరీష్ రావు ఆధారాలతో నైని బొగ్గు బ్లాక్ కుంభకోణాన్ని బయటపెట్టడంతో అక్కడి టెండర్లు రద్దు చేశారని, మరి మిగిలిన బ్లాక్?ల టెండర్ల పరిస్థితి ఏమైందని ప్రశ్నించారు. సింగరేణి అంటే ఒక్క బొగ్గు బ్లాక్ కాదని, లక్షలాది కార్మిక కుటుంబాల భవిష్యత్తుతో ముడిపడిన సంస్థ అని అన్నారు.బొగ్గు గనుల పని అత్యంత కష్టసాధ్యమైందని, అలాంటి సంస్థలో రూ.6 వేల కోట్ల మేర కుంభకోణం జరిగినట్లు సమాచారం ఉందని చెప్పారు. ముఖ్యమంత్రి బావమర్దిని ప్రసన్నం చేసుకునేందుకే ఈ అవినీతి జరిగిందన్న ఆరోపణలు ఉన్నాయని అన్నారు. కాసేపు ఆవేదనతో మాట్లాడుతూ, తాను ఒక సింగరేణి కార్మికుడిగా ఈ విషయాన్ని ప్రజల ముందుంచుతున్నానని తెలిపారు.కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కార్మిక సంక్షేమం, సంస్థ అభివృద్ధికి పెద్దపీట వేసారని గుర్తు చేశారు. కుంభకోణాన్ని బయటపెట్టినందుకు హరీష్ రావును ఆరు గంటల పాటు విచారణ పేరిట ఇబ్బంది పెట్టడం దుర్మార్గమని విమర్శించారు. కుంభకోణం జరిగిందా లేదా అన్న విషయంపై కాంగ్రెస్ నేతలు స్పష్టమైన సమాధానం ఇవ్వడం లేదని, అది అవినీతి జరిగిందని రుజువవుతున్న సంకేతమేనని అన్నారు.కేంద్రంలో ఉన్న బీజేపీ నేతలు, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, సంజయ్ ఈ అంశంపై స్పందించకపోవడాన్ని ఆయన తప్పుబట్టారు. గతంలో ఆరోపణలు వస్తే సుమోటోగా విచారణకు ఆదేశించేవారని, కానీ ఇప్పుడు కాంగ్రెస్--బీజేపీ రెండూ ఒక్కటిగా వ్యవహరిస్తూ విచారణను తప్పించుకుంటున్నాయని ఆరోపించారు.సైట్ విజిట్ సర్టిఫికేషన్ విధానం ముఖ్యమంత్రి బావమర్ది మేలు కోసమే తీసుకొచ్చారని, గత బీఆర్?ఎస్ ప్రభుత్వంలో మైనస్?లో టెండర్లు జరిగితే, ఇప్పుడు ప్లస్?లో టెండర్లు జరుగుతున్నాయంటే అదే కుంభకోణానికి నిదర్శనమని అన్నారు. మంత్రుల మధ్య వాటాల పంపిణీ తేడాతోనే ఈ అవినీతి బయటకు వచ్చిందని కిషన్ రెడ్డి చెప్పిన మాటలు కూడా కుంభకోణం జరిగిందని నిరూపిస్తున్నాయని పేర్కొన్నారు.ఒక్కరు లేఖ రాయాల్సిన అవసరం లేదని, కేంద్ర ప్రభుత్వం స్వయంగా విచారణకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాలుగా కేంద్రంలో బీజేపీ అధికారంలోనే ఉందని, అప్పట్లో తప్పులుంటే ఎందుకు కేసులు పెట్టలేదని ప్రశ్నించారు.సింగరేణి బొగ్గు నాణ్యత 56 శాతం మాత్రమేనని, కోల్ ఇండియా బొగ్గు నాణ్యత 86 శాతం ఉండటంతో కొనుగోలుకు ఆసక్తి తగ్గుతోందని తెలిపారు. అయినా ఎన్టీపీసీ ఎన్నో ఏళ్లుగా సింగరేణి బొగ్గు కొనుగోలు చేస్తోందని గుర్తు చేశారు. సింగరేణిని కేంద్రానికి అప్పగిస్తామన్న వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా టీజీబీకేఎస్ అధ్యక్షుడు రాజి రెడ్డి మాట్లాడుతూ, నైని బ్లాక్ ఒక్కటే కాకుండా మొత్తం బొగ్గు బ్లాక్ టెండర్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డిస్కంల నుంచి రావాల్సిన రూ.55 వేల కోట్ల బకాయిలు, దాదాపు రూ.4 వేల కోట్ల వడ్డీ నష్టంతో సింగరేణి సంస్థ తీవ్ర నష్టాల్లో కూరుకుపోయిందని చెప్పారు. శ్రీరాంపూర్ డీజిల్ కుంభకోణంపై కూడా విచారణ జరపాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ జోక్యం పెంచి కాంట్రాక్టర్ల సిండికేట్?ను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. సింగరేణి సంస్థ కాంగ్రెస్?ది కాదని, బీజేపీది కాదని, తెలంగాణ ప్రజల హక్కు అని స్పష్టం చేశారు. సింగరేణిని కబంధ హస్తాల నుంచి కాపాడేందుకు సేవ్ సింగరేణి -- బచావో సింగరేణి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రకటించారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపడాలి..
- రెవెన్యూ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి..
- గ్రామాల్లో పారిశుద్ధ్యం, రెవెన్యూ సమస్యలపై తహశీల్దార్లు, ఎంపిడివోలతో సమీక్షించిన జిల్లా కలెక్టర్.



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జనవరి 22 (అక్షరం న్యూస్)

ప్రజలకు సత్వర న్యాయం అందేలా అధికారులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో తహశీల్దార్లు, ఎంపిడివోలతో రెవెన్యూ సమస్యలు, గ్రామాల పారిశుద్ధ్యంపై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి, అధికారులు ప్రజల దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇటీవల ఎన్నికైన నూతన సర్పంచుల శిక్షణా కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలను చేపట్టాలన్నారు. ఉదయాన్నే అధికారులు క్షేత్ర సందర్శనలు చేయాలన్నారు. గ్రామాల్లో వీధి దీపాల మరమ్మత్తులు చేపట్టాలన్నారు. గ్రామాలకు కేటాయించిన నిధులు 30 శాతం పారిశుద్ధ్యానికి, 30 శాతం త్రాగునీటి సరఫరాకు కేటాయించాలన్నారు. అన్ని గ్రామాల్లోని ట్రాక్టర్ లు పనిచేయు విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, త్రాగునీటి సరఫరాకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

రిజిస్ట్రేషన్లకు సంబంధించి స్లాట్లను ఏ రోజుకారోజు పరిష్కరించాలన్నారు. స్లాట్ల పెండింగ్ ఉండరాదని, ప్రజలకు అసౌకర్యం కల్గించవద్దని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పిదప 45 రోజుల్లో గ్రౌండింగ్ కాని యెడల, అట్టి వాటిని రద్దు చేసి, ఎమ్మెల్యే ల దగ్గర తాజా ప్రతిపాదనలు తీసుకోవాలన్నారు. ఇట్టి రద్దు విషయంలో మరీ నిరుపేదలు ఉండి, ఆర్థికంగా కట్టుకోలేని వారున్నచో స్వయం సహాయక సంఘాల నుండి రుణం ఇప్పించే విధంగా సహకరించి, వారికి తోడ్పాటు అందించాలన్నారు.భూభారతి పోర్టల్ లో డాటా ఎంట్రీ ఆపరేటర్లు సమయానికి లాగిన్ అవ్వాలని, లాగిన్ కాకుండా స్లాట్ లను క్యాన్సిల్ చేస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. బుక్ అయిన స్లాట్లన్నీ హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు నిబంధనల మేరకు పరిష్కరించాలన్నారు. భూ భారతి లో 60 రోజులకు పైబడి దరఖాస్తులు పెండింగులో ఉన్న వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి, యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలన్నారు. ఆమోదించిన దరఖాస్తులు ఆన్లైన్లో అప్ డెట్ వెంట వెంటనే చేయాలన్నారు.తహశీల్దార్లు వారి కార్యాలయంలో మౌళిక సదుపాయాల కల్పన విషయంలో కంప్యూటర్లు, ప్రింటర్లు తదితర ఆవశ్యకత లపై వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. సమస్యలుంటే వెంటనే దృష్టికి తేవాలన్నారు. 22ఏ భూముల విషయంలో నివేదిక వెంటనే సమర్పించాలన్నారు.జిల్లాలో 300 మంది లైసెన్స్ సర్వేయర్లు ఉన్నారని కలెక్టర్ అన్నారు. ప్రతి మండలంలో 5 పెద్ద సర్వే నెంబర్లను తీసుకొని సర్వే ప్రక్రియ చేయాలన్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలు, పిఓటి, అసైన్డ్, సీలింగ్, పోరంబోకు తదితర ఎంత విస్తీర్ణంలో ఉన్నది లెక్క తేల్చాలన్నారు. జిల్లాలో ప్రతి మండలం నుండి 3 గ్రామాల చొప్పున 70 గ్రామాల్లో రీ సర్వే ప్రక్రియ చేపట్టాలని కలెక్టర్ అన్నారు. అభివృద్ధి పనులకు భూ సేకరణ త్వరితగతిన చేయాలన్నారు. చింతకాని లో నర్సింగ్ కళాశాల, మధిర లో ఐటి హబ్ కు స్థల కేటాయింపు వెంటనే చేయాలన్నారు. ల్యాండ్ పార్సిల్ లను గుర్తించాలన్నారు.అధికారులు నిర్లక్ష్యం, నిర్లిప్తత ను సహించేది లేదని, ప్రాధాన్యత అంశాలపై వ్యక్తిగత శ్రద్ధ వహించాలని, అంశాల పరిష్కారం పై అధికారుల పనితీరును అంచనా వేయనున్నట్లు, పనితీరులో వెనుకబడ్డ వారిపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.ఈ సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాస రావు, జిల్లాలోని తహశీల్దార్లు, ఎంపిడివోలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## బోర్డర్-2 విడుదలకు గల్ఫ్ దేశాలు నిరాకరణ ?

సన్నీ డియోల్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'బోర్డర్ 2' జనవరి 23న శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. తాజాగా దీనికి సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో షేర్ అవుతోంది. ఆరు గల్ఫ్ దేశాల్లో 'బోర్డర్ 2' పై నిషేధం విధించినట్లు వార్తలు వస్తున్నాయి. బహ్రెయిన్, కువైట్, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియాతో పాటు యూఏఈ లోనూ 'బోర్డర్ 2'ను నిషేధించినట్లు తెలుస్తోంది. గల్ఫ్‌లోని అన్ని థియేటర్లలో దీన్ని విడుదల చేయడానికి నిర్మాతలు ప్రయత్నిస్తున్నట్లు బాలీవుడ్ మీడియా పేర్కొంది. పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా తెరకెక్కించడం వల్లే ఆయా దేశాలు దీన్ని బ్యాన్ చేసినట్లు తెలుస్తోంది గతేడాది చివర్లో విడుదలై సంచలనం సృష్టిస్తోన్న 'ధురంధర్'పై కూడా ఈ దేశాలు బ్యాన్ విధించిన విషయం తెలిసిందే. దీనిపై జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ చిత్రబృందం ప్రధాని మోదీకి కూడా లేఖ రాసింది. దీన్ని ఎక్కడైనా విడుదల చేసుకోవచ్చని ఎలాంటి అభ్యంతరకర సన్నివేశాలు లేవని సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ ఇచ్చిందని.. ఆ దేశాల్లో దీనిపై నిషేధం విధించడం భావ ప్రకటనా స్వేచ్ఛను అణచివేయడమేనని ఆ లేఖలో మూవీటీమ్ పేర్కొంది. 'బోర్డర్ 2' విషయానికొస్తే.. భారత్- పాకిస్థాన్ యుద్ధం నేపథ్యంతో తెరకెక్కిన హిట్ మూవీ 'బోర్డర్' 28 ఏళ్ల తర్వాత దానికి సీక్వెల్‌గా రూపొందింది సన్నీ దేవోల్ ప్రధాన పాత్రలో తొలి పార్ట్‌ను జె.పి.దత్తా తెరకెక్కించగా.. రెండో భాగాన్ని అనురాగ్ సింగ్ రూపొందించారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609